PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

మంగళవారం 04-11-2025 | పేజీలు : 5 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక :59 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

## ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన కంకర లారీ.. 19 మంది దుర్మరణం!

**- బస్సులో 72 మంది ప్రయాణికులు!**
**- 15 మంది ప్రయాణికులను రక్షించిన పోలీసులు**

రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తాండూరు డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న లారీ ఢీకొట్టింది. చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. బస్సుపై కంకర లోడు పడిపోవడంతో పలువురు ప్రయాణికులు దానికింద కూరుకుపోయారు.
ఈ ప్రమాదంలో 19 మంది మృతి చెందగా.. 20 మంది తీవ్రంగా గాయడ్డారు.
మృతుల్లో 10 మంది మహిళలు, 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు.
ప్రమాద సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతం హృదయ విదారకంగా మారింది.
పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. కంకరలో కూరుకుపోయిన వారిని బయటకు తీస్తున్నారు. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. 14 మృతదేహాలకు చేవెళ్ల ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం పూర్తయినట్లు మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. క్షతగాత్రుల్లో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్పారు.











## సీఎంఎస్-03 విజయవంతం!

ఎల్‌వీఎం3-ఎం5 రాకెట్ ద్వారా 4,410 కిలోల కమ్యూనికేషన్ శాటిలైట్ కక్ష్యలోకి

అత్యంత బరువైన సమాచార ఉపగ్రహంతో ఇస్రో మరో సరికొత్త రికార్డు

డీటీహెచ్, ఇంటర్నెట్ సేవల్లో కొత్త వేగం 15 ఏళ్లపాటు నిరంతర సేవలు

బహుళ బ్యాండ్ టెక్నాలజీతో సముద్ర ప్రాంతాలకూ కనెక్టివిటీ

"ఈ విజయం చరిత్రాత్మకం, ఇస్రోకు గర్వకారణం" - చైర్మన్ కె. నారాయణన్

సూళ్లూరుపేట, నవంబర్ 3: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరోసారి తన ప్రతిభను నిరూపించింది. దేశ చరిత్రలోనే అత్యంత బరువైన కమ్యూనికేషన్ శాటిలైట్ సీఎంఎస్-03ని ఎల్‌వీఎం3-ఎం5 రాకెట్ ద్వారా విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టింది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్‌లో రెండో లాంచ్ ప్యాడ్ నుంచి ఈ ప్రయోగం జరిగింది. శనివారం

(మిగతా 2వ పేజీలో)

## జూబ్లీహిల్స్ మనదే!

"డూ ఆర్ డైగా తీసుకోండి"

"ఈ ఫలితంతో మన భవిష్యత్తు ముడిపడి ఉంది"

మంత్రులకు రేవంత్ ఆదేశం

బూత్ స్థాయిలో మేనేజ్‌మెంట్ పకడ్బందీగా చేయాలి

ప్రతిపక్ష ఆరోపణలకు వెంటనే కౌంటర్ ఇవ్వాలని సూచన

సోషల్ మీడియా పర్యవేక్షణ కూడా మంత్రులే చేయాలి



హైదరాబాద్, నవంబర్ 3: జూబ్లీహిల్స్ ఉపఎన్నికను తేలికగా తీసుకోకూడదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రులకు స్పష్టమైన సందేశం ఇచ్చారు. ఈ ఎన్నిక ఫలితం తమతోపాటు మొత్తం ప్రభుత్వ భవిష్యత్తును ప్రభావితం చేస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. విజయం ఖాయమని అనుకుని నిర్లక్ష్యం చూపరాదని, ప్రతి మంత్రి దీన్ని తన సొంత పోరుగా భావించాలని సూచించారు. ఆదివారం క్యాంప్ కార్యాలయంలో లంచ్ మీటింగ్‌లో సీఎం రేవంత్ మంత్రులతో సమావేశమయ్యారు. దాదాపు గంటన్నర పాటు జూబ్లీహిల్స్ ప్రచార ప్రణాళిక, గ్రౌండ్ ఫీడ్‌బ్యాక్, ప్రతిపక్ష ఆరోపణలకు స్పందన వంటి అంశాలపై సమీక్ష జరిగింది.

**"ఫలితం ప్రభుత్వ ఇమేజ్‌ని నిర్ణయిస్తుంది"**

"ఈ ఎన్నిక నా వ్యక్తిగత గౌరవం కాదండి ు మొత్తం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతిష్టకు సంబంధించినది. గెలిస్తే మనం ప్రజల్లో నమ్మకం తెచ్చుకుంటాం, ఓడితే వ్యవస్థ మొత్తానికీ నష్టం. కాబట్టి డూ ఆర్ డైగా తీసుకుని కష్టపడండి. ఇది మీ సొంత ఎన్నిక అనుకుని, మంచి మెజార్టీతో గెలవాలి," అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

**బూత్ స్థాయిలో పటిష్ఠ మేనేజ్‌మెంట్**

ప్రతి డివిజన్, బస్తీ, బూత్ స్థాయిలో సమన్వయం

(మిగతా 2వ పేజీలో)



## పేదల ఇళ్లు నేలమట్టం.. పెద్దల అక్రమాలకు రక్షణ?

రేవంత్ సర్కారు రెండు సంవత్సరాల్లో ఇటుక కూడా పెట్టలేదు... కూల్చడమే తెలుసు": కేటీఆర్

పెద్దల ఇళ్లు చెరువుల్లోనూ నిలిచిపోయాయి, పేదల గూళ్లు మాత్రం బుల్డోజర్‌ల కింద

రాహుల్ గాంధీ యూపీలో బుల్డోజర్‌కి వ్యతిరేకమైతే, తెలంగాణలో ఎందుకు మౌనం?

బాధితులతో కలిసి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

హైదరాబాద్, నవంబర్ 3: "హైడ్రా పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం పేదల మీద నడిపిన బుల్డోజర్లతో వందల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. రేవంత్‌రెడ్డి సర్కారు రెండు సంవత్సరాలుగా ఒక్క కొత్త ఇల్లు కట్టకపోయినా, ఉన్నవాటిని నేలమట్టం చేయడమే పనిగా పెట్టుకుంది," అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో హైడ్రా బాధితులతో కలిసి జరిగిన సమావేశంలో ఆయన "హైడ్రా దుర్వినియోగం: పేదలకు అన్యాయం, పెద్దలకు రాయితీ" పేరిట ఎగ్జిబిషన్

(మిగతా 2వ పేజీలో)

## మజ్లిస్‌కు తవంచిన సీఎం రేవంత్

కేవలం ఓటు లెక్కల కోసమే అజహరుద్దీన్‌కు మంత్రి పదవి

కాంగ్రెస్ పథకాలకు నిధులన్నీ కేంద్రానివే

ప్రజలు రేవంత్ పాలనతో విసిగిపోయారు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



గోల్కొండ: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా షేక్‌పేటలో మాట్లాడుతూ, కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డి మజ్లిస్ పార్టీ ఆదేశాల ప్రకారం వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. "ప్రధానమంత్రి పదవి కాదు, ఓట్ల కోసం మజ్లిస్ మాటకే సీఎం తలవంచుతున్నారు. ఇంతటి దాస్య ధోరణి తెలంగాణ చరిత్రలో చూడలేదు," అని ఆయన వ్యాఖ్యానించారు. తాజా ఎన్నికల్లో మజ్లిస్ అనుకూలత కోసం కాంగ్రెస్ పార్టీ తన ఆత్మగౌరవాన్ని పణంగా పెట్టిందని ఆయన విమర్శించారు. "మజ్లిస్ పాత అభ్యర్థినే ఇప్పుడు కాంగ్రెస్ ప్రతినిధిగా నిలబెట్టడం, అజహరుద్దీన్‌కు పదవి ఇవ్వడం ఇవన్నీ రాజకీయ లాభాల కోసం తీసుకున్న నిర్ణయాలు," అని ఎద్దేవా చేశారు. కిషన్‌రెడ్డి మాట్లాడుతూ,

(మిగతా 2వ పేజీలో)



## 'ఆపరేషన్ సిందూర్‌తో కాంగ్రెస్ రాయల్ ఫ్యామిలీకి నిద్ర కరువైంది'

పాట్నా: పహల్గాంకు ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్'ను చేపట్టింది. ఆపరేషన్ సిందూర్ విజయాన్ని ప్రస్తావిస్తూ ప్రధాని మోదీ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైనిక దళాలు పీవోకే,పాకిస్తాన్‌లో ఉగ్రశిబిరాల్ని కూల్చేస్తుంటే కాంగ్రెస్ రాయల్ ఫ్యామిలీకి నిద్ర కరువైందని ఆరోపించారు. ఆదివారం బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మోదీ

(మిగతా 2వ పేజీలో)

## నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రికను కమిషనర్ ఆఫ్ పోలీస్ అందజేసిన సీఈవో



**మేకార్తి దినపత్రిక నవంబర్ 03**
**సిద్దిపేట్ జిల్లా స్టాపర్ కర్రోల్ల అన్నమ్మ**

సిద్దిపేట్ జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్ ఐపీఎస్ విజయ్ కుమార్ ను సోమవారం రోజున మేకార్తి దినపత్రిక చైర్మన్ ఎండి మేకార్తి శ్రీనివాస్ సిద్దిపేట జిల్లా స్టాపర్ కర్రోళ్ల అన్నమ్మ నవజీవన్ తో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రికను కమిషనర్ కు అందజేశారు.

# సీఎంఎస్-03 విజయవంతం!



సాయంత్రం 5.26 గంటలకు ప్రారంభమైన కౌంట్‌డౌన్ 24 గంటల తర్వాత ముగియగా, ఆదివారం సరిగ్గా అదే సమయంలో బాహుబలి రాకెట్ ఆకాశంలోకి దూసుకెళ్లింది. భూమి నుండి దూరంగా 29,970 కిలోమీటర్లు, దగ్గరగా 170 కిలోమీటర్ల మధ్య ఉన్న జియోసింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లో సీఎంఎస్-03ని సురక్షితంగా ప్రవేశపెట్టారు. బెంగళూరు సమీపంలోని హసన్ నియంత్రణ కేంద్రానికి ఉపగ్రహం సంకేతాలు అందాయని, సోలార్ ప్యానెల్స్ సక్రమంగా విప్పబడ్డాయని ఇస్రో వెల్లడించింది. తదుపరి దశల్లో ఉపగ్రహాన్ని 36 వేల కిలోమీటర్ల ఎత్తులో ఉన్న భూస్థిర కక్ష్యలోకి చేర్చనున్నారు.

**ఎల్‌వీఎం3 రాకెట్ - ఇస్రోకు గర్వకారణం**

"బాహుబలి"గా పేరుగాంచిన ఎల్‌వీఎం3 రాకెట్ వరుసగా ఎనిమిదోసారి విజయవంతమవడం శాస్త్రవేత్తల్లో ఆనందాన్ని రేపింది. పూర్తిగా స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేసిన ఈ రాకెట్ మూడు దశలతో నిర్మితమైంది - రెండు ఘన ఇంధన స్ట్రాపాన్లు (ఎస్200), లిక్విడ్ కోర్ స్టేజ్ (ఎల్110), క్రయోజెనిక్ స్టేజ్ (సీ25).

**బహుళ బ్యాండ్ శాటిలైట్ - సముద్రానికీ కనెక్టివిటీ**

జీశాట్ సిరీస్‌లో భాగమైన సీఎంఎస్-03, ఇంతవరకు ప్రయోగించిన కమ్యూనికేషన్ శాటిలైట్‌లలో అత్యంత బరువైనది. ఇది జీశాట్-7 స్థానాన్ని భర్తీ చేస్తుంది. బహుళ బ్యాండ్ ట్రాన్స్‌ఫాండర్లతో అమర్చిన ఈ ఉపగ్రహం భారత ఉపఖండం మరియు పరిసర సముద్ర ప్రాంతాల్లో నిరంతర సేవలు అందిస్తుంది. ఇంటర్నెట్ కనెక్టివిటీ, డీటీహెచ్ ప్రసారాల నాణ్యత గణనీయంగా మెరుగుపడనుంది. శాస్త్రవేత్తల ప్రకారం, ఈ ఉపగ్రహం కనీసం 15 ఏళ్లపాటు సేవలందించగలదు. సముద్ర వాతావరణం, నౌకాదళ అవసరాలు, వ్యూహాత్మక కమ్యూనికేషన్ అవసరాలకు ఇది కీలకమవుతుంది.

**ఇస్రో ప్రతిష్ఠ ప్రపంచవ్యాప్తంగా పెరిగింది - కె. నారాయణన్**

మిషన్ విజయవంతమైన వెంటనే శాస్త్రవేత్తలు ఆనందోత్సాహాలతో పరస్పరం అభినందించుకున్నారు. "ఎల్‌వీఎం3 రాకెట్ ప్రతి దశ అద్భుతంగా పనిచేసింది. ఈ విజయం ఇస్రోకు చరిత్రాత్మక ఘట్టం. ఇది 'ఆత్మనిర్భర్ భారత్'కు ప్రతీక," అని చైర్మన్ కె. నారాయణన్ పేర్కొన్నారు. ఈ ఏడాదిలో మరో రెండు పీఎస్‌ఎల్‌వీ ప్రయోగాలు, అలాగే ఎల్‌వీఎం3-ఎం6 రాకెట్ ద్వారా అమెరికా సంస్థ బ్లూబర్డ్ ఉపగ్రహాన్ని కూడా ప్రయోగించనున్నట్లు వెల్లడించారు.

# మణుగూరులో బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ దాడి

బీఆర్ఎస్ ఆఫీస్‌లో ఫర్నీచర్ దహనం, ఫ్లెక్సీల చింపివేత

ఇరు పార్టీల కార్యకర్తల ఘర్షణతో పలువురికి గాయాలు

పట్టణంలో ఆందోళనకర పరిస్థితులు, 144 సెక్షన్ అమలు

"ఇది సిగ్గుమాలిన చర్య : మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు

మా ఆస్తి తిరిగి దక్కించుకున్నాం :ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



మణుగూర్: మణుగూర్‌లో రాజకీయ ఉద్రిక్తతలు మళ్లీ చెలరేగాయి. ఒకప్పటి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా ఉన్న భవనాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడానికి కాంగ్రెస్ కార్యకర్తలు ఆదివారం దాడి చేశారు. ఈ ఘటనలో పట్టణ వాతావరణం ఉద్రిక్తంగా మారి, పోలీసులు 144 సెక్షన్ అమలు చేశారు. పురాతనంగా "ఇందిరమ్మ భవన్"గా పేరుగాంచిన ఈ భవనం, రేగా కాంతారావు కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన తర్వాత "తెలంగాణ భవన్"గా మార్చబడి, గులాబీ రంగులో రంగరించబడింది. కాంగ్రెస్ కార్యకర్తలు ఈ నిర్ణయాన్ని అప్పటి నుంచి తీవ్రంగా వ్యతిరేకిస్తూ, ఆ స్థలాన్ని తిరిగి తీసుకోవాలని ప్రయత్నాలు కొనసాగించారు. ఆదివారం వందలాది మంది పార్టీ అనుచరులు ర్యాలీగా బయలుదేరి భవనం వద్దకు చేరుకున్నారు. ఫ్లెక్సీలను చింపివేసి, లోపలున్న కుర్చీలు, ఫర్నీచర్‌ను బయటకు తీసి తగులబెట్టారు. "ఇందిరమ్మ భవన్" బోర్డును తిరిగి ఏర్పాటు చేశారు. ఈ సమయంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగి, కొందరు గాయపడ్డారు. మంటలు వ్యాపించడంతో ప్రాంత ప్రజల్లో భయాందోళన నెలకొంది. అగ్నిమాపక సిబ్బంది సమయానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. డీఎస్పీ వంగార వీరేందర్‌రెడ్డి నేతృత్వంలో పోలీసులు పరిస్థితిని నియంత్రించారు.

**రాజకీయ ప్రతిస్పందనలు**

మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఈ దాడిని "సిగ్గుచేటైన చర్య"గా పేర్కొన్నారు. శాంతి భద్రతలు దెబ్బతీసే ప్రయత్నంగా దీన్ని అభివర్ణించారు. ప్రస్తుత ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాత్రం "మేము కాంగ్రెస్ ఆస్తిని తిరిగి సాధించుకున్నాం" అని ప్రకటించారు. 2019లో కాంగ్రెస్ తరఫున గెలిచిన రేగా కాంతారావు తర్వాత బీఆర్ఎస్‌లో చేరారు. అదే స్థావరాన్ని పార్టీ కార్యాలయంగా ఉపయోగించుకోవడంతో వివాదం ముదిరింది. 2023 ఎన్నికల్లో ఆయన ఓటమి పాలవ్వగా, కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు విజయం సాధించారు. అప్పటి నుంచే భవనం యాజమాన్యం పై చిచ్చు చెలరేగింది.

## బీసీ రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ తప్పనిసరి

**పార్లమెంట్ సమావేశాల లోపే నిర్ణయం తీసుకోవాలంటూ అఖిలపక్ష డిమాండ్**

**బీసీల హక్కుల కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాటానికి పిలుపు**

**రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత విస్తరించే బీసీ జేఏసీ నిర్ణయం**

**జనవరి నాలుగో వారంలో హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభ**



హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ఈ నెల 20వ తేదీ నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లోనే రాజ్యాంగ సవరణ చేయాలని అఖిలపక్ష నాయకులు, కుల సంఘ ప్రతినిధులు డిమాండ్ చేశారు. అలా జరగకపోతే గల్లీ నుంచి ఢిల్లీ వరకు తీవ్ర ఉద్యమం ప్రారంభించనున్నామని హెచ్చరించారు. బంజారాహిల్స్‌లోని కళింగ కల్చరల్ సెంటర్‌లో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి బీసీ జేఏసీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. 'బీసీ రిజర్వేషన్ల పెంపు - భవిష్యత్ కార్యాచరణ' అనే అంశంపై జరిగిన ఈ సమావేశానికి జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్, కో చైర్మన్ దాసు సురేష్, కోఆర్డినేటర్ గుజ్జ కృష్ణ సమన్వయం వహించారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, "ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమల్లోకి వచ్చిన తర్వాత దేశంలో రిజర్వేషన్ లేని వర్గం అంటూ ఏదీ లేదు. కానీ రిజర్వేషన్లు ఉన్న వర్గాల మధ్యనే బీసీలకు అన్యాయం జరుగుతోంది. ఇక మోసపోయిన బీసీలు ఐక్యంగా నిలబడి తగిన సమాధానం చెప్పే సమయం వచ్చింది," అని అన్నారు.

"గత నెల 18న జరిగిన రాష్ట్ర బంద్ బీసీల ఐక్యతకు నిదర్శనం. ఇప్పుడు తెలంగాణ ఉద్యమం తరహాలోనే రిజర్వేషన్ల సాధన కోసం సామాజిక శక్తులను ఏకం చేస్తాం," అని జాజుల శ్రీనివాస్‌గౌడ్ వెల్లడించారు. ఈ నెల 6 నుంచి వరుస పోరాటాలతో కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడమే లక్ష్యమని చెప్పారు.

బీసీ రిజర్వేషన్ల అంశంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఈరావత్ అనిల్ స్పష్టం చేశారు. అసెంబ్లీలో ఆమోదించిన బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందేలా ఇండియా కూటమి తరఫున ప్రయత్నిస్తామని తెలిపారు. మాజీ స్పీకర్ మధుసూదనాచారి, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ, "బీసీలకు దశాబ్దాలుగా రాజకీయ అన్యాయం జరుగుతోంది. పార్టీ భేదాలు పక్కనపెట్టి పోరాటం కొనసాగిద్దాం," అని పిలుపునిచ్చారు.

ఎమ్మార్పీఎస్ నాయకుడు మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ, "బీసీ ఉద్యమానికి మా సంపూర్ణ మద్దతు ఉంటుంది. బయట నుంచే కాకుండా ప్రత్యక్షంగా పాల్గొంటాం," అని ప్రకటించారు. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ, "బీసీలు తెలంగాణలో ఒంటరిగా లేరు. ప్రజలందరూ వారితోనే ఉన్నారని ఇటీవలి బంద్ చాటింది," అన్నారు. సినీ నటుడు ఆర్. నారాయణమూర్తి మాట్లాడుతూ, "తరతరాలుగా కొనసాగుతున్న బీసీల అన్యాయాన్ని అంబేద్కర్, ఫూలే చూపిన మార్గంలో దండుకట్టి ఎదుర్కోవాలి," అని పిలుపునిచ్చారు. సమావేశంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కొల్లేటి ప్రభాకర్ సహా పలువురు నాయకులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ కాలేజీల బంద్

ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదలలో ప్రభుత్వం చూపుతున్న ఆలస్యంపై నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ విద్యాసంస్థలు ఈరోజు నుంచే తాళాలు వేసేశాయి. ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ (ఫతి) ఆధ్వర్యంలో ఈ బంద్ ప్రారంభమైంది. ప్రభుత్వం బకాయిలను పూర్తిగా చెల్లించే వరకు ఉద్యమం కొనసాగుతుందని యాజమాన్యాలు ప్రకటించాయి. గడువు ముగిసినా నిధులు విడుదల కాకపోవడంతో, నవంబర్ 3 (సోమవారం) నుంచి నిరవధిక బంద్ పాటించనున్నట్లు ఫతి ప్రకటించింది. రాష్ట్రంలోని ఇంజనీరింగ్, ఫార్మసీ, బీఈడ్, ఎంబీఏ, నర్సింగ్, లా, ఎంసీఏ తదితర విభాగాలకు చెందిన అన్ని ప్రైవేట్ కళాశాలలు ఈ నిరసనలో పాల్గొంటున్నాయి. యూనివర్సిటీ పరిధిలో ఉన్న పలు కళాశాలల్లో పరీక్షలు వాయిదా పడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2,500 ప్రైవేట్ విద్యాసంస్థలు బంద్‌లో ఉన్నాయని ఫతి నాయకులు తెలిపారు. ఈ నెల 6న దాదాపు లక్షన్నర మంది అధ్యాపకులు, సిబ్బంది హాజరయ్యే మహాసభను నిర్వహించనున్నారు. నవంబర్ 10 లేదా 11న 10 లక్షల మంది విద్యార్థులతో హైదరాబాద్‌లో భారీ ర్యాలీ నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధమవుతోంది. మంత్రులు, ఎమ్మెల్యేల నివాసాల ముట్టడి, జిల్లాల కలెక్టరేట్‌ల ఎదుట ఆందోళనలు కూడా చేపట్టనున్నట్లు నాయకులు ప్రకటించారు. ఇక మరోవైపు, ప్రభుత్వం ప్రైవేట్ కాలేజీల బోధన ఫీజుల వినియోగంపై విజిలెన్స్ దర్యాప్తు ఆదేశించింది. కొన్ని సంస్థలు విడుదల చేసిన నిధులను తప్పుగా వినియోగిస్తున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో ముఖ్య కార్యదర్శి కె. రామకృష్ణారావు అన్ని విద్యాసంస్థలపై సమగ్ర తనిఖీలు చేపట్టాలని సూచించారు. ఈ చర్యల్లో పోలీసు, సీఐడీ, ఏసీబీ, ఇంటెలిజెన్స్ విభాగాల సహకారం తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

**యాజమాన్యాల ఆగ్రహం**

"మాకు రావాల్సిన బకాయిలు అడిగితే విచారణలతో భయపెడతారా?" అని ప్రైవేట్ కళాశాలల ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బకాయిలు అడిగినందుకు విజిలెన్స్ విచారణలు పెట్టడం బ్లాక్‌మెయిల్ ప్రయత్నమని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు తప్పుడు లబ్ధిదారులకు మళ్లించిన అధికారులు ఉన్నా, వారిపై మాత్రం చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.

# జూబ్లీహిల్స్ మనదే!



తప్పనిసరి అని సీఎం ఆదేశించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, చైర్మన్లు తీసుకున్న బాధ్యతలపై పార్టీ అధిష్ఠానం నిరంతరం సమీక్ష చేస్తోందని చెప్పారు. "వచ్చే వారం ప్రతి మంత్రి పూర్తి సమయాన్ని ఉపఎన్నికపై కేంద్రీకరించాలి," అని సూచించారు.

**ప్రతిపక్ష ఆరోపణలకు వెంటనే కౌంటర్**

బీఆర్ఎస్, బీజేపీ ఆరోపణలకు తక్షణ ప్రతిస్పందన ఇవ్వాలని సీఎం రేవంత్ ఆదేశించారు. సోషల్ మీడియా, గ్రౌండ్ లెవెల్ ప్రచారంలో మంత్రులు చురుకుగా ఉండాలని సూచించారు. "బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని బయటకు తెస్తున్నాం. ఈ విషయాన్ని జూబ్లీహిల్స్ ఓటర్లకు స్పష్టంగా వివరించండి," అని అన్నారు.

**సోషల్ మీడియా వారియర్స్‌కి ఆదేశాలు**

సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రతికూల ప్రచారాన్ని మంత్రులే స్వయంగా పర్యవేక్షించాలని సీఎం సూచించారు. "కేటీఆర్ చేస్తున్న ఆరోపణలకు వెంటనే సమాధానం ఇవ్వాలి. బీఆర్ఎస్ సెంటిమెంట్‌లను వాడుకునే ప్రయత్నాన్ని తిప్పికొట్టండి. సోషల్ మీడియా వారియర్స్‌ను అప్రమత్తం చేయండి," అని ఆయన ఆదేశించారు. ఈ సమావేశానికి రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథం, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, దామోదర రాజనర్సింహా, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ వెంకటస్వామి, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, అజారుద్దీన్ తదితరులు హాజరయ్యారు.

# పేదల ఇళ్లు నేలమట్టం.. పెద్దల అక్రమాలకు రక్షణ?

ప్రారంభించారు. కూల్చివేతల దృశ్యాలను, బాధితుల కథలను చూపుతూ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. "మరిన్ని 500 రోజుల్లో కేసీఆర్ ప్రభుత్వం తిరిగి వస్తుంది. అప్పుడు ప్రతి బాధితుడికి న్యాయం చేస్తాం," అని హామీ ఇచ్చారు. కేటీఆర్ మాట్లాడుతూ, "పెద్దలు చెరువుల్లో ఇళ్లు కట్టుకుంటే ప్రభుత్వం నిశ్శబ్దంగా ఉంటుంది. కానీ పేదలు తలదాచుకునే చోటుకే బుల్డోజర్ పంపిస్తారు. చాంద్రాయణగుట్టలో పాఠశాలల్ని కూడా కూల్చేశారు. గర్భిణులు, చిన్నపిల్లలు వీధులపై పడిపోవడం సిగ్గుచేటు," అని మండిపడ్డారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వివేక్, తిరుపతిరెడ్డి వంటి పెద్దలు చెరువుల పక్కన నిర్మాణాలు చేశారని ఆరోపిస్తూ, "సున్నం చెరువులో పేదలు ఇల్లు కడితే తప్పు, దుర్గం చెరువులో తిరుపతిరెడ్డి కట్టిన ఇల్లు మాత్రం సరైందా?" అని ప్రశ్నించారు. "శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ గాజులరామారంలో 11 ఎకరాలు ఆక్రమించుకున్నా ప్రభుత్వం అండగా నిలిచింది. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఇల్లు చెరువులో ఉన్నా చర్యలు తీసుకోలేదు. హైడ్రా అధికారులకు పెద్దల ఇంటి ముందు నోటీసు ఇవ్వే ధైర్యం లేదా?" అని కేటీఆర్ ప్రశ్నించారు. "రాహుల్ గాంధీ యూపీలో 'బుల్డోజర్ నా శరీరంపై నడిపినా ఆపాలి' అన్నారు. కానీ తెలంగాణలో కాంగ్రెస్ బుల్డోజర్లు పేదల ఇళ్లను కూల్చుతున్నప్పుడు ఆయన ఎందుకు నిశ్శబ్దంగా ఉన్నారు?" అని ప్రశ్నించారు. కేటీఆర్ చివరగా, "ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి కూల్చివేతలు తప్పు అన్నారు. కానీ సీఎం అయ్యాక పేదలపైనే దాడులు చేస్తున్నారు. ఇది ద్వంద్వ వైఖరి, ప్రజాస్వామ్యానికి అవమానం," అని ధ్వజమెత్తారు.

## మజ్లిస్‌కు తవంచిన సీఎం రేవంత్

"మజ్లిస్ ఒత్తిడికి లోనై విలువైన ఆర్మీ భూములను ముస్లిం సమాధుల కోసం కేటాయించడం నేరమే. ప్రభుత్వానికి అందరికీ సమాన న్యాయం చేయడం ప్రధాన బాధ్యత," అన్నారు.

**"రాష్ట్ర పథకాల వెనుక కేంద్ర నిధులే"**

రాష్ట్రంలో అమలవుతున్న ప్రతి సంక్షేమ యోజనకు కేంద్ర ప్రభుత్వమే వెన్నెముక అని కిషన్‌రెడ్డి తెలిపారు. "రేషన్ సరఫరా, రైతు సాయం, పేదలకు ఆర్థిక భరోసా ం ఇవన్నీ ఢిల్లీ నుంచి వస్తున్న నిధులతోనే సాధ్యమవుతున్నాయి. రాష్ట్రం క్రెడిట్ తీసుకుంటోంది కానీ శ్రమ మాత్రం మోదీ ప్రభుత్వానిదే," అన్నారు.

**"రేవంత్ పాలనతో ప్రజలు విసిగిపోయారు"**

గత రెండేళ్ల పాలనలో రాష్ట్రం వెనక్కి నెట్టబడిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందని కిషన్‌రెడ్డి విమర్శించారు. "వర్గాల మధ్య విభేదాలు పెంచి రాజకీయ లాభం పొందాలన్న కాంగ్రెస్ ప్రయత్నం విఫలమవుతుంది. జూబ్లీహిల్స్‌లో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి ప్రజలు తమ అసంతృప్తిని చూపించాలి," అని పిలుపునిచ్చారు.

## 'ఆపరేషన్ సిందూర్‌తో కాంగ్రెస్ రాయల్ ఫ్యామిలీకి నిద్ర కరువైంది'

ఈ వ్యాఖ్యలు చేశారు. మరో నాలుగు రోజుల్లో జరగనున్న బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రధాని మోదీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అరాలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో మోదీ కాంగ్రెస్‌పై విమర్శనాస్త్రాలు సంధించారు. సభలో మోదీ మాట్లాడుతూ.. 'ఇటీవలే మనం 'ఆపరేషన్ సిందూర్' నిర్వహించాం. మనం హామీ ఇచ్చాం. ఇచ్చిన హామీని నెరవేర్చాం. ఆపరేషన్ సిందూర్‌లో ధైర్యసాహసాల్ని ప్రదర్శించిన సైనికుల్ని ప్రతి భారతీయుడు గర్వించాలి. కానీ సైన్యం విజయం సాధించినా, కాంగ్రెస్, ఆర్జేడీ మాత్రం అసంతృప్తిగా ఉన్నాయి'అని ఎద్దేవా చేశారు. పాకిస్తాన్‌లో ఆపరేషన్ సిందూర్ సమయంలో కాంగ్రెస్ రాయల్ ఫ్యామిలీ నిద్రపోలేకపోయింది. ఇప్పటికీ పాకిస్తాన్, కాంగ్రెస్ నామ్దార్లు 'ఆపరేషన్ సిందూర్' నుంచి కోలుకోలేకపోతున్నారని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఎన్‌డీఏ మేనిఫెస్టోను 'బిహార్ సమగ్ర అభివృద్ధికి హామీ'గా అభివర్ణించారు. మీ ఉత్సాహాన్ని చూస్తే 'వికసిత బిహార్' లక్ష్యం పట్ల నా సంకల్పం మరింత బలపడుతోందని వ్యాఖ్యానించారు.

**భారత్ ఉగ్రవాదాన్ని సహించదు**

పాక్ ఉగ్రవాదులు పహల్గామ్ టూరిస్టులపై దాడికి తెగబడ్డారు. ఈ ఉగ్రదాడిలో 26మంది ప్రాణాలు కోల్పోయారు. అందుకు ప్రతీకారంతో భారత్ ఆపరేషన్ సిందూర్ పాక్,పీవోకేలో ఉగ్రశిబిరాల్ని నేలమట్టం చేసింది. వందల్లో ఉగ్రవాదుల్ని మట్టుబెట్టింది. ప్రధాని మోదీ పలహల్గాం ఉగ్రదాడి 'ఉగ్రవాదంలో అత్యంత క్రూరమైన రూపం'గా అభివర్ణించారు. ఆపరేషన్ సిందూర్ ఉగ్రవాదంపై భారత పోరాటంలో కొత్త అధ్యాయం. ఇకపై భారత్ ఉగ్రవాదాన్ని సహించదు'అని స్పష్టం చేశారు.

# చేవెళ్ల మండలం ఖానాపూర్ గేట్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**- 22 మంది మృతి -**
**ఎమ్మెల్యేను తరిమేసిన జనం**
**- ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న టిప్పర్ లారీ ఢీ**

మేకార్తి దినపత్రిక నవంబర్ 03 వికారాబాద్

ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో 22 మంది మృతి చెందారు. మరి కొంత మంది పరిస్థితి విషమంగా ఉంది. ఆర్టీసీ బస్సులోని పలువురు ప్రయాణికులకు గాయాలయ్యాయి. గాయపడిన వారిని చేవెళ్ల ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స అందిస్తున్నారు. కాగా, ఘటనా ప్రాంతానికి వచ్చిన ఎమ్మెల్యేలను స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ తరిమేసారు. ఈ ప్రమాదం చేవెళ్ల ప్రభుత్వం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసింది.రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ గేటు వద్ద సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సు, కంకర లోడ్ తో ఉన్న టిప్పర్ ఢీ కొనడంతో బస్సులోకి టిప్పర్ దూసుకెళ్ళింది. ఈ ప్రమాదంలో 22 మంది మృతి చెందారు. బస్సులో 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరగటంతో సీట్లలోనే వీరు ఇరుక్కుపోయారు. టిప్పర్ లోని కంకర బస్సులో పడడంతో ముందు వరుసలో ఉన్న 5 సీట్లు డ్యామేజ్ అయ్యాయి.అయితే ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా ఇప్పటికే ఈ ప్రమాదంలో బస్సులో ఇరుక్కుపోయి.. గాయపడిన 15 మందిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఘటనా స్థలికి కాసేపట్లో సీఎం రేవంత్ వెళ్లనున్నారు. ప్రాణాలు కోల్పోయిన వారిలో ఎక్కువ మంది తాండూరు ప్రాంతానికి చెందిన వారుగా తెలుస్తోంది.ఘటనా ప్రాంతానికి వెళ్లిన ఎమ్మెల్యే కాలె యాదయ్యకు నిరసన సెగ తగిలింది. బస్సు ప్రమాదం జరిగిన చాలా సమయం తరువాత ఎమ్మెల్యే



ఘటనా స్థలానికి చేరుకోవడంతో.. ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు విస్తరణ పనులు ఎందుకు చేపట్టడం లేదని ఎమ్మెల్యేను నిలదీశారు. అనేక సార్లు రోడ్డు విస్తరణ చేయాలని చెప్పిన నిరక్ష్యం చేశారని స్థానిక ప్రజలు ఆందోళనకు దిగారు. స్థాని కులు నిరసన తెలపడంతో ఘటన స్థలం నుంచి ఎమ్మెల్యే కాలె యాదయ్య వెళ్లిపోయారు.కాగా..సచివాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసారు.



రంగారెడ్డి ప్రమాద తీవ్రతపై ఎప్పటికప్పుడు అధికారులను అడిగి తెలుసుకుంటున్న సీఎం కీలక సూచనలు చేసారు. సీఎం ఆదేశాలతో అన్ని విభాగాల అధికారులను అలర్ట్ చేసిన సీఎస్ సమాచారం సేకరిస్తున్నారు. సహాయక చర్యలు పర్యవేక్షించాలని ఆర్టీసీ ఎండీ,రవాణాకమిషనర్, ఫైర్ డీజీకి ఆదేశించారు. సచివాలయంలో కంట్రోల్‌రూమ్ నంబర్లు 99129 19545, 94408 54433 గా వెల్లడించారు.

# సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం జిల్లా కలెక్టర్ కె. హైమావతి

మేకార్తి దినపత్రిక నవంబర్ 03
సిద్దిపేట జిల్లా స్టాపర్ కర్రోల్ల అన్నమ్మ.



ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు నుండి తమ సమస్యల పరిష్కారం కోసం ఆర్జీలను స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారానికి జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి ప్రజలు ఎంతో నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వస్తారని ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. శాఖాధికారులు ప్రజా సమస్యలను ప్రాధాన్యంగా తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మొత్తం 154 దరఖాస్తులు ప్రజావాణి కార్యక్రమం ద్వారా అధికారుల స్వీకరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ భవ్య, ఆయా శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు

మేకార్తి దినపత్రిక నవంబర్ 03 ప్రతినిధి

ఈ సందర్భంగా అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులకు సూచించారు మరోవైపు మీర్జాగూడలో ప్రమాదంపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన సంబంధించి వివరాలు, కారణాలపై ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డితో మాట్లాడారు. అలాగే, క్షతగాత్రులకు నాణ్యమైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు మంత్రి పొన్నం సూచించారు. ఆర్టీసీ



అధికారులు ఘటన స్థలానికి వెళ్లాలని మంత్రి ఆదేశించారు.ఇదిలా ఉండగా మీర్జాగూడ వద్ద తాండూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 18 మంది మృతి చెందగా పలువురు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. కంకరలో కూరుకుపోయిన వారిని బయటకు తీస్తున్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది ఆర్టీసీ బస్సు తాండూరు నుంచి హైదరాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. బస్సులో సుమారు 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. వీరిలో ఎక్కువగా విద్యార్థులు, ఉద్యోగులు ఉన్నట్లు తెలుస్తోంది. విద్యార్థులు హైదరాబాద్‌లోని పలు కళాశాలల్లో చదువుతున్నట్లు సమాచారం. ఆదివారం సెలవు కావడంతో ఇళ్లకు వెళ్లి.. తిరిగి నగరానికి వస్తుండగా ఈ ఘటన జరిగింది. రోడ్డు ప్రమాదంతో హైదరాబాద్-బీజాపూర్ హైవేపై భారీగా ట్రాఫిక్‌జామ్ అయింది. చేవెళ్ల-వికారాబాద్ మార్గంలో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి.

# పదవివిరమణ పొందిన ఉపాధ్యాయుడికి టీఆర్టిఎఫ్ ఘన సన్మానం

మేకార్తి దినపత్రిక నవంబర్ 03 సిరిసిల్ల ప్రతినిధి



అక్టోబర్ 31న పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడు లక్కే లక్ష్మీ రాజం పదవి విరమణ పొందిన సందర్భంగా టిఆర్టిఎఫ్ టి ఆర్ టి ఎఫ్ తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ పక్షాన ఘనంగా సన్మానించి,పదవీ విరమణ అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ మరియు ప్రధాన కార్యదర్శి బోయన్న గారి నారాయణ మాట్లాడుతూ.. శ్రీ లక్కే లక్ష్మీరాజం(టి ఆర్ టి ఎఫ్ ) తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ సిరిసిల్ల మండల అధ్యక్షుడిగా చాలా కాలం పని చేశారని తెలిపారు లక్కే లక్ష్మీరాజం ఉద్యోగ జీవితంలో ఎంతోమంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు తీర్చిదిద్ది ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చారని కొనియాడారు. ఉపాధ్యాయుడిగా పని చేస్తూ పాఠశాల అభివృద్ధి కోసం, విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడం కోసం పరితపించేవాడని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సిరిసిల్ల మండల అధ్యక్షులు పోతుగంటి రమేష్ మరియు తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు బూట్ల శ్రీనివాసులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమం

**- రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి**
**- ఈ నెల 20వ తేదీ నాటికి లక్ష్యం మేరకు చేప పిల్లల విడుదల పూర్తి చేయాలి**
**- మత్స్యశాఖ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన మంత్రి**

మేకార్తి దినపత్రిక నవంబర్ 03: సిరిసిల్ల ప్రతినిధి

రాష్ట్రవ్యాప్తంగా జలవనరుల్లో చేప పిల్లల విడుదల పారదర్శకంగా నిర్వహిస్తున్నామని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి స్పష్టం చేశారు.

మత్స్య శాఖపై రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి సోమవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్




నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.

చేపల పంపిణీ టెండర్ల ఫైనల్ చేయడం, చేపల పంపిణీ పర్యవేక్షణ ఇతర శాఖల అధికారుల నియామకం, యాక్షన్ ప్లాన్ తయారీ తదితర అంశాల పై రివ్యూ నిర్వహించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ

ఈ నెల 20వ తేదీ నాటికి నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు నీటి వనరులలో చేప, రొయ్య పిల్లల విడుదల పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల కార్యక్రమం వేగవంతం గా పూర్తి చేయాలని, ప్రస్తుత సమయంలో నీటి వనరులలో చేపలు విడుదల చేస్తేనే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందని వివరించారు.

టీ-మత్స్య యాప్ లో చేప పిల్లల, సరఫరాదారుల, రవాణా చేసే వాహనం సంపూర్ణ వివరాలను మత్స్య శాఖ అధికారి పకడ్బందీగా నమోదు చేయాలని సూచించారు.

ప్రతి నీటి వనరుల దగ్గర ఎన్ని చేప పిల్లలు విడుదల చేస్తున్నామో వివరాలు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలన్నారు.

చేపల పంపిణీ కార్యక్రమాన్ని మత్స్య శాఖ అధికారులతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారులు, కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యవేక్షించాలని మంత్రి ఆదేశించారు.

చేపల పంపిణీ కార్యక్రమానికి ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలన్నారు.

చేపల విడుదల సమాచారం సంబంధిత మత్స్యకార సంఘాల అధ్యక్షులు కార్యదర్శులకు అందించాలని, చేపల ఉత్పత్తి పెంచడంతో పాటు వాటి విక్రయానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ స్థలాలలో చేపల స్టాల్స్, ఫిష్ మార్కెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.

ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ఈ నెల 14 వ తేదీ వరకు చేప పిల్లల విడుదల కార్యక్రమం పూర్తి చేస్తామని, ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి సౌజన్య, జిల్లా నీటి పారుదల అధికారి కిశోర్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, డీపీఓ శర్ఫుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా..తులసీ కళ్యాణం

మేకార్తి దినపత్రిక నవంబర్ 03
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



కార్తీక శుద్ధ ద్వాదశి ..నీ పురస్కరించుకుని చేర్యాల లోని వేణుగోపాలస్వామి దేవాలయంలో నిన్న తులసి ఉసిరల .. ధాత్రీ నారాయణ కళ్యాణం అశేష భక్తుల అత్యంత భక్తి శ్రద్ధలతో..అర్చకస్వాములు శేష చార్యులు రాజు స్వామీ వేణుగోపాలాచారి లు అభిషేకం జీలకర్ర బెల్లం యజ్ఞోపవీత ధారణ మంగళసూత్రం దీపోత్సవం ను వైవిధ్యంగా వైదిక సాంప్రదాయం ప్రకారం నిర్వహించారు..దీపాలను స్వస్తిక్...తిరునామాల రూపంలో కోవెల అంతా వెల్గించారు..ఈ కళ్యాణోత్సవం లో సరోజని పద్మ సరస్వతి లక్ష్మి లత కరుణ సానిత గందే నర్సయ్య భాగ్యలక్షమి నర్సింహులు విజయ రాజేశం నరేందర్ శీను అనిల్ భార్గవి మొదలగు 100 మంది భక్తులు. పాల్గొన్నారు.

# రోడెక్కిన రాస్తారోకో చేసిన అవునూర్ రైతులు

**- నిలిచిపోయిన ధాన్యం సేకరణ ఆవునూర్ రైతులు**



మేకార్తి దినపత్రిక నవంబర్ 04 ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల ఆవునూర్ గ్రామంలో ఐకెపి సెంటర్ లో ఇప్పటికే రెండు లారీలు నిండి ఉండగా ఏ రైస్ మిల్ కూడా ధాన్యం దించుకోకపోవడం, అలర్ట్మెంట్ లేదు అని సమాధానం ఇవ్వడం ప్రభుత్వం సిగ్గు చేటు, సంబంధిత అధికారులు ఎమ్ చేస్తున్నట్టు ఒకవైపు అకాల వర్షాల వల్ల రైతులు ఐకెపి సెంటర్ లలో హరిగోసలు పడుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.ప్రభుత్వం దిగి వచ్చి ధాన్యం సేకరించే వరకు రైతుల రాస్తా రోకో

# గదరాజు జోషి కి డాక్టరేట్

మేకార్తి దినపత్రిక నవంబర్ 03 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ

చేర్యాల మండలం కడవేరు గ్రామానికి చెందిన జోషి. గదరాజు జోసఫ్- కనికర దంపతుల కుమారుడు గదరాజు జోషి కు ఉస్మానియా యూనివర్సిటీ జెనెటిక్స్ విభాగంలో పీహెచ్డీ పూర్తి చేసినందుకు డాక్టరేట్ ను అందించింది. ఉస్మానియా యూనివర్సిటీ లో జెనెటిక్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ జి. విజయ్ కుమార్ పర్యవేక్షణ లో అసెస్మెంట్ ఆఫ్ బ్లాక్ గ్రామ్ (విగ్నా ముంగో ఎల్. హేప్పెర్) జినోటైప్స్ ఫర్ ఎల్డ్ అండ్ ఎల్డ్ కాంట్రిబ్యూటింగ్ ట్రైట్స్ అండర్ డ్రాట్ స్ట్రెస్ కండీషన్.అనే అంశం పై పరిశోదనలు చేసి ఫలితాలను రాబట్టాడు.. అందుకు గాను ఉస్మానియా యూనివర్సిటీ జోషి కి డాక్టరేట్ అందించినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ వారు తెలిపారు.. ఈ సందర్భంగా జోషి మాట్లాడుతూ ఇంకా ఈ అంశంపై లోతుగా పరిశోధనలు చేస్తానని అన్నారు.. ఈ సందర్భంగా జోషి నీ యూనివర్సిటీ అధ్యాపక బృందం అభినందించారు.. అంతే కాక డాక్టరేట్ పట్ట పొందినందుకు వైద్య శాఖ మంత్రి గౌరవ నీయులు దామోదర్ రాజా నర్సింహ గారు మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్. దరువు ఎల్లన్న, దుర్గం భాస్కర్ జోషి నీ ప్రత్యేకంగా అభినదించారు.



# ప్రజావాణి అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి





**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- ప్రజావాణికి 149 దరఖాస్తులు**

మేకార్తి దినపత్రిక నవంబర్ - 03 సిరిసిల్ల ప్రతినిధి

ప్రతి సోమవారం ప్రజావాణికి వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ హాజరై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మొత్తం 149 అర్జీలు రాగా, వాటిని పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఇప్పటివరకు ఆయా శాఖల వారీగా వచ్చిన దరఖాస్తులు ఎన్ని పరిష్కారమయ్యాయి? తదితర వివరాలపై ఆరా తీశారు. అన్ని దరఖాస్తులు ఆన్లైన్లో పూర్తిగా పరిష్కరించాలని పెండింగ్ పెట్టవద్దని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు బాధ్యులు తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని స్పష్టం చేశారు. మండలాల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇతర అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు పరిశీలించాలని సూచించారు. రెవెన్యూ కు 58, డీఆర్డీఓ కు 20, హౌసింగ్ కు 14, ఎస్డీసీకి 11, డీపీఓ కు 7, డీఈఓ 6, డీఎంహెచ్ఓ, సెస్ కు ఐదు చొప్పున, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, ఉపాధి కల్పన అధికారికి మూడు చొప్పున, డీసీఎస్ఓ, ఎక్సైజ్ ఆఫీసు కు రెండు చొప్పున, డీసీఓ, ఫారెస్ట్ అధికారి, రిజిస్ట్రార్, డీఎస్సీడీఓ, డీవీహెచ్ఓ, డీ ఎం ఆర్టీసీ సిరిసిల్ల, జిల్లా సంక్షేమ అధికారి, ఆర్ అండ్ బీ, ఇరిగేషన్, ఎల్ డీ ఎం కు ఒకటి చొప్పున వచ్చాయి. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల బస్సు ప్రమాదం అనాథలైన ఇద్దరు చిన్నారులు

మేకార్తి దినపత్రిక నవంబర్ 03 ప్రతినిధి



బస్సు ప్రమాదంలో చిన్నారుల తల్లిదండ్రులిద్దరూ మృతిదమృతులు వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం హాజీపూర్నకు చెందిన తల్లి లక్ష్మి, తండ్రి బందప్ప అనాథలుగా మారిన ఇద్దరు పిల్లలు భవానీ, శివలీల.

## సత్యనారాయణకు నివాళులు అర్పించిన గాయకులు

మేకార్తి దినపత్రిక నవంబర్ 3 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి కీర్తి, శేషులు,తన్నీరు సత్యనారాయణ ఇటీవల మరణించినందున హైదరాబాద్ లో హరీష్ రావు స్వగృహంలో పరామర్శించి సత్యనారాయణ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కవి గాయకులు, పిన్నింటి రత్నం మరియు సాంస్కృతిక సారథి టీమ్ లీడర్ శ్యామ్ సుందర్, పన్నీరు శ్రీనివాస్, సనువాల కనకయ్య,ఎల్ల సిద్దులు, గెంటే హరిప్రసాద్, తండ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## కమ్మ సంఘం నాయకులతో సమావేశం ఐ మాగంటి సునీతకు మద్దతు తెలుపుతూ ఓటు వేయాలని కోరిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

మేకార్తి దినపత్రిక నవంబర్ - 03



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా షేక్పేట్ డివిజన్లోని పంచవటి కాలనీలో కమ్మ సంఘం నాయకులతో సమావేశమైన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతకు మద్దతు తెలుపుతూ ఓటు వేయాలని కమ్మ సంఘం నాయకులను కోరారు ఈ సందర్భంగా కమ్మ సంఘం నాయకులు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు పూల బోకే అందించి ఘన స్వాగతం పలికారు ఈ సమావేశంలో సునీత గోపీనాథ్ కూతుర్లు , నవీన్ దూళి , పార్ల సీతారాం, లక్ష్మీనారాయణ, మన చౌదరి సాగర్ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## హాస్టల్ డ్రైనేజీ నీరు లికై కాలనీ రోడ్ల మీద పారుతున్న పట్టించు కొని అధికారులు

మేకార్తి దినపత్రిక నవంబర్ - 03



డ్రైనేజీ నీటితో ఇబ్బందులు పడుతున్న స్థానికులు. సంగారెడ్డి పట్టణం లోని తార కాలేజీ వద్ద ఉన్న సోషల్ వెల్ఫేర్ హాస్టల్ సెప్టిక్ ట్యాంక్ డ్రైనేజీ నీరు లీకు అయ్యి సమీపంలో ని డ్రైవర్స్ కాలనీ, సరస్వతి నగర్ కాలనీ ల రోడ్ల పై పారుతు డ్రైనేజి నీటి మురుగు రోడ్ల మీద చేరి రోడ్లు గుంతలుగా మరి రాకపోకలకు ఇబ్బందిగా మారిందని. స్థానికులు ఆందోళన వ్యక్తం చేయగా డ్రైనేజీ లికేజి సమస్య ఉన్న ప్రాంతాన్నిపరిశీలించిన ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రైనేజీ మురుగు నీటి మీద దోమలు ఈగలు, కుక్కలు తిరుగుతూ ఉండటం వల్ల రోగాలు వస్తున్నాయని డ్రైనేజీ దుర్వాసనతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం గత రెండు సంవత్సరాలనుండి హాస్టల్ వార్డెన్ కి స్థానికులు చెప్పిన పట్టించుకోవడం లేదని ఉన్నత అధికారికి సమస్య గురించి తెలిపిన హాస్టల్ వార్డెన్ పట్టించు కోవడం లేదని ఇప్పటి కైనా జిల్లా అధికారులు స్పందించి తార కాలేజ్ హాస్టల్ డ్రైనేజీ నీటి లికేజి సమస్య పరిష్కరించి స్థానిక కాలనీ లోకి హాస్టల్ డ్రైనేజీ నీరు రాకుండా చర్యలు తీసుకోవాలని లేనిచో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో స్థానికులు రవి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డాక్టర్ఎఏ.చంద్రశేఖర్ ఆహ్వానం అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు

మేకార్తి దినపత్రిక నవంబర్ - 03



ఝరాసంగం మండల కేంద్రమైన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 05-11-2025, బుధవారం రోజున కార్తీకపౌర్ణిమ సంధర్భంగా సంగమేశ్వర స్వామీ దేవస్థానంలో జరిగే కార్తీక మాస కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాలని మాజీ మంత్రివర్యులు ఏ.చంద్రశేఖర్ హైదరాబాద్ తన నివాసంలో ఆహ్వానం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఝరాసంగం మండల అధ్యక్షులు హన్మంత్ రావ్ పాటిల్ ,న్యాలకల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ,కేతకి సంగమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్ , ఆలయ కార్యనిర్వాహకులు శివారుద్రప్ప, ఆలయ కమిటీ సభ్యులు మల్లయ్య స్వామి. కేతకి సిబ్బంది అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

పోవడం మరో ప్రత్యేకత అని గ్రామస్థులు తెలిపారు.

# స్లాట్ విధానంతోనే పత్తి కొనుగోళ్లు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

మేకార్తి దినపత్రిక నవంబర్ - 03

స్లాట్ విధానంలోనే పత్తి కొనుగోలు జరుగుతున్నాయని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. ఆదివారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో రెండుచోట్ల సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) స్లాట్ బుకింగ్ విధానం ద్వారానే పత్తి కొనుగోలు చేపడుతున్నదని చెప్పారు. పత్తి కొనుగోళ్లలో అక్రమాలను నివారించేందుకు సీసీఐ ఈ కొత్త విధానం ప్రవేశపెట్టిందన్నారు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చిన విధంగా కాకుండా ముందస్తుగా సిసిఐ, వ్యవసాయ శాఖ అధికారులు ఇచ్చిన సమయానికి మాత్రమే కొనుగోలు కేంద్రాలకు పత్తిని తీసుకురావాలని ఆయన రైతులకు సూచించారు. స్లాట్ బుకింగ్ విధానం వల్ల రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు పడాల్సిన అవస్థ తప్పుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది పత్తికి మద్దతు ధర క్వింటాలుకు రూ. 8,110గా ప్రభుత్వం ప్రకటించిందని ఆయన తెలిపారు. సీసీఐ మార్గదర్శకాల మేరకు పత్తిలో తేమ శాతం, నాణ్యత ఉంటే గరిష్ఠ ధర దక్కుతుందన్నారు. పత్తిని మధ్య దళారులకు విక్రయించి మోసపోకుండా పత్తి కొనుగోలు కేంద్రాలకు మాత్రమే తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్ , మాజీ ఎంపీపీలు ఊట్కూరి వెంకట



రమణారెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, ఏఎంసి డైరెక్టర్లు,పార్టీ నాయకులు పసుల వెంకటి, రాజేశం సురేందర్ రెడ్డి తిరుపతి గౌడ్ సత్యారెడ్డి, తోపాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు...

# మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి

మేకార్తి దినపత్రిక నవంబర్ - 03



నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండలం లో స్థానిక వ్యవసాయ మార్కెట్ లో మార్కుఫెడ్ వారి ఆధ్వర్యంలో మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి జిల్లా కలెక్టర్ సత్య శారద జిల్లా అదనపు కలెక్టర్ జిల్లా జడ్పీ సీఈఓ నర్సంపేట ఆర్డీవో ఉమారాణి టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్ కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ లు ఆవుల శ్రీనివాస్ మాదటి శ్రీనివాస్ లావుద్య తిరుమల్ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ ఉపాధ్యక్షులు పోలిశెట్టి బాను గరికపాటి హన్మంత్ రావు రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి నర్సంపేట కోర్టు ఏ జీపీ బండి శివ మార్కెట్ డైరెక్టర్స్ రావుల మహిపాల్ రెడ్డి దుదిమెట్ల కొమురయ్య బొమ్మెరాబోయిన రమేష్ కున్సత్ నైజాం కొత్తపల్లి రత్నం సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు తాటిపత్రి నాగేంద్రమ్మ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్ బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు రామరాపు శిరీష రాము రావుల రాజు బానోత్ శ్రీధర్ వివిధ గ్రామాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొండపాక లోని ఆనంద నిలయంలో గల బాల సదనలో బాలల హక్కుల ప్రజా వేదిక ఆధ్వర్యంలో

**- బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తెలంగాణ యూత్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు**

**- ముదుగంటి విష్ణువర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు విద్యార్థుల మధ్య జరిగాయి ఈ వేడుకలకు హాజరైన**

**- బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్**

మేకార్తి దినపత్రిక నవంబర్ - 03



ఈరోజ సిద్దిపేట జిల్లా కొండపాకలోని ఆనంద నిలయం గల బాల సదన్ లో ప్రముఖ సంఘ సేవకులు తెలంగాణ యూత్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ముదిగంటి విష్ణువర్ధన్ రెడ్డి పుట్టినరోజు వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాష్ట్ర గవర్నర్ గారిచే తెలంగాణ రాష్ట్ర స్థాయి సిల్వర్ గోల్డ్ అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్రబోస్ హాజరై పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు పిన్నులు పంపిణీ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర గవర్నర్ గారిచే తెలంగాణ రాష్ట్ర స్థాయి సిల్వర్ గోల్డ్ అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్రబోస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ముదిగంటి విష్ణువర్ధన్ రెడ్డి గారు తెలంగాణ వ్యాప్తంగా ఉమ్మడి పది జిల్లాల్లో తెలంగాణ యూత్ ఫోరం ఆధ్వర్యంలో తెలంగాణ సాధన లక్ష్యంగా మలిదశ ఉద్యమానికి రాష్ట్రవ్యాప్తంగా యువజన సంఘాలను యువతను విద్యార్థులు కలుపుకొని అన్ని జిల్లా కేంద్రాలలో అన్ని రాజకీయ పార్టీలతో చర్చ వేదిక పెట్టిన మహానుభావుడు విష్ణువర్ధన్ రెడ్డిని కొనియాడారు తెలంగాణ ఉద్యమంలో యువతను ముందు నడిపించిన వ్యక్తి విష్ణువర్ధన్ రెడ్డి వారు పుట్టినరోజు వేడుకల్లో విద్యార్థులతో కలిసి పాల్గొనడం ఎంతో ఆనందదాయకమని ఆయన పేర్కొన్నారు వారు రానున్న రోజుల్లో ఉన్నతమైన స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం నిరంతరం తపించిన వ్యక్తి వారు అన్నారు బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఉంటూ పేద విద్యార్థుల కోసం వారి సహాయం సహకారాలు అందిస్తున్నారని ఆయన తెలిపారు

# అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో నైతిక విజయం మా ప్యానల్ దే..

- గెలుపు కోసం శాయ శక్తుల కృషి చేశాం..
- కొన్ని ఓట్ల తేడాతో మా అభ్యర్థులు ఓడిపోయారు..
- కర్ర రాజశేఖర్ బీఆర్ఎస్ బిజెపితో అపవిత్ర పొత్తు..
- అనైతిక చర్యలతోనే గెలుపు..
- కర్ర రాజశేఖర్ వ్యవహారంపై అధిష్టానం పెద్దలకు ఫిర్యాదు చేస్తాం..
- మా ప్యానల్ నుంచి గట్టి పోటీ ఇచ్చాం..
- మా కేడర్లో నూతన ఉత్సాహాన్ని నింపాం..
- పార్టీ గ్రాఫ్ పెరగడానికి ఎన్నికల్లో మా ప్యానల్ పోటీ..
- ఇందులో విజయం సాధించాం..
- రాబోయే ఎన్నికల్లో రెట్టింపుపైనా ఉత్సాహంతో పని చేస్తాం..
- స్థానిక ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తాం..
- అర్బన్ బ్యాంకును అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలి..
- బ్యాంకు పై ఎలాంటి ఆరోపణలు రాకుండా కొత్త పాలకవర్గం జాగ్రత్తలు తీసుకోవాలి..
- తమ ప్యానెల్ కు ఓటు వేసిన అర్బన్ బ్యాంక్ ఓటర్లు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు..
- అర్బన్ బ్యాంకు నూతన డైరెక్టర్లకు అభినందనలు.

మేకార్తి దినపత్రిక నవంబర్ - 03

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు..అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో నైతిక విజయం మా ప్యానెల్ దేనని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కర్ర రాజశేఖర్ పానెల్ బీఆర్ఎస్ బిజెపితో అపవిత్ర పొత్తు పెట్టుకున్నారని ఆరోపించారు. కొద్ది ఓట్ల తేడాతోనే తమ ప్యానల్ అభ్యర్థులు ఓడిపోయారని తెలిపారు. అనైతిక చర్యలతోనే కర్ర రాజశేఖర్ ప్యానల్ గెలుపొందిందని పేర్కొన్నారు. కర్ర రాజశేఖర్ వ్యవహారంపై అధిష్టానం పెద్దలకు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. కొత్తపల్లి లోని వెలిచాల ప్రజా కార్యాలయంలో ఆదివారం వెలిచాల రాజేందర్ రావు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో గెలిచిన డైరెక్టర్లు అందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అదేవిధంగా తమ ప్యానెల్ గెలుపునకు సహకరించిన అర్బన్ బ్యాంక్ మెంబర్లు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ ప్యానెల్ అభ్యర్థులు గట్టి పోటీ ఇచ్చారని కొద్ది ఓట్ల తేడాతో ఓడిపోయారని పేర్కొన్నారు. మా ప్యానల్ అభ్యర్థి లక్ష్మణరాజు తొమ్మిది ఓట్ల తేడాతో ఓడిపోయారని తెలిపారు. బ్యాంక్ ఎన్నికల ద్వారా కాంగ్రెస్ పార్టీ కేడర్లో నూతన ఉత్సాహాన్ని నింపామని చెప్పారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ఆత్మస్థైర్యం దెబ్బతినకుండా ఉండేందుకు అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో తమ ప్యానెల్ ద్వారా పోటీ చేశామని పేర్కొన్నారు. మంత్రులు పొన్నం ప్రభాకర్ తుమ్మల నాగేశ్వరరావు విప్ ఆది శ్రీనివాస్ ఆశీస్సులు తీసుకొని బరిలో దిగామని రాజేందర్ రావు తెలిపారు. ఎన్నికల్లో నీతిగా నిజాయితీగా స్వచ్ఛందంగా సేవలందించే అభ్యర్థులను పోటీలో పెట్టామని ఓటర్లను కలువడంలో కొంత వెనుకబడ్డామని అయినా మెజార్టీ ఓట్లను గణనీయంగా సాధించి గట్టి పోటీ ఇచ్చామని స్పష్టం చేశారు. అర్బన్ బ్యాంకు మెంబర్లకు సంబంధించి కేవైసీ లు కూడా చేయలేని స్థితిలో అర్బన్ బ్యాంకు వ్యవహారం ఉందన్నారు. అందరు మెంబర్లకు సంబంధించిన ఫోన్ నెంబర్లు సైతం బ్యాంకులో అందుబాటులో లేవని ఇది బ్యాంకు పరిస్థితి అని పేర్కొన్నారు. అస్తవ్యస్తంగా మారిన అర్బన్ బ్యాంకు వ్యవస్థను ప్రక్షాళన చేసి ఖాతాదారులకు మెంబర్లకు పారదర్శకంగా సేవలందించేందుకు ఎన్నికల్లో నిర్మల భరోసా ప్యానల్ పెట్టాల్సి వచ్చిందని పేర్కొన్నారు.అర్బన్ బ్యాంకు ఎన్నికలను స్ఫూర్తిగా తీసుకొని రెట్టింపు పైన ఉత్సాహంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో కచ్చితంగా పార్టీ అభ్యర్థుల గెలుపునకు నూటికి నూరుశాతం పని చేస్తామని పేర్కొన్నారు. కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం లక్ష్యంగా పనిచేస్తామన్నారు. అర్బన్ బ్యాంకు ఎన్నికలను స్ఫూర్తిగా తీసుకొని రెట్టింపు పైనా ఉత్సాహంతో కష్టపడి కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం తీసుకొస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ మద్దతుతో స్వతంత్రంగా క్లీన్ ప్యానల్ ఏర్పాటుచేసి కాంగ్రెస్ కార్యకర్తల్లో ఉత్సాహం చైతన్యం కలిగించామని పేర్కొన్నారు. కరీంనగర్ ప్రజలకు గర్వకారణంగా గౌరవంగా నిలిచే స్వచ్ఛమైన నీతివంతమైన సేవలు అందించడంతోపాటు డిజిటల్ మరియు కస్టమర్ల ఫ్రెండ్లీ బ్యాంకు నిర్మించాలనే ఉద్దేశంతో ఈ ప్యానల్ తో బరిలో నిలిచామని పేర్కొన్నారు. ఎన్నికల్లో బిజెపి బీఆర్ఎస్ మధ్య ఉన్న మ్యాచ్ ఫిక్సింగ్ ను కరీంనగర్ ప్రజల ముందు బహిర్గతం చేశామని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో



చేతులు కలపడం ప్రజలు గమనించారని ఈ విధమైన అసహజకుటములకు ప్రజలు ముగింపు పలకాలని కోరారు.. ఓటు హక్కు లేకపోయినా పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పోలింగ్ కేంద్రాలకు తమకు మద్దతుగా తరలివచ్చి పార్టీ పట్ల వారికున్న అంకిత భావాన్ని వ్యక్తం చేశారని పేర్కొన్నారు. మా ప్యానల్ నుంచి ఇద్దరు ఘనవిజయం సాధించారని, మరో ఇద్దరు స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారని తెలిపారు. మహిళా అభ్యర్థికి 1150 ఓట్లు పడ్డాయని ఎస్సీ అభ్యర్థితో సహా మరికొందరు 600 నుంచి 700 వరకు ఓట్లు సాధించారని ఇది గెలిచిన అభ్యర్థుల ఓటు స్థాయిని దృష్టిలో ఉంచుకుంటే చాలా మంచి ఫలితం అన్నారు. ఈసారి మూడు బ్యాలెట్లు ఇవ్వడం వల్ల బ్యాంకు ఓటర్లలో కొంత గందరగోళం ఏర్పడిందన్నారు. తక్కువగా సమయభం ఉండడం వల్ల ఈ విధానంపై తగిన అవగాహన కల్పించలేకపోయామని తెలిపారు. 850 ఓట్లు ఎస్సీ అభ్యర్థి బ్యాలెట్లో చెల్లని ఓట్లు పడ్డాయని, మా ప్యానల్ కు చెందిన వారికి 250 కంటే ఎక్కువ ఓట్లు చెల్లనివి పడ్డాయని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రెట్టింపైన ఉత్సాహంతో ముందుకు సాగాలని కోరారు.కరీంనగర్ ప్రజలు ఇకపై బ్యాంకు వ్యవహారాల్లో అవినీతి అక్రమాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. నూతన పాలకవర్గం ఇకపై ఎలాంటి అవినీతి అక్రమాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ ప్రాంతానికి పెద్ద సంఖ్యలో వచ్చి తనకు ప్యానెల్ అభ్యర్థులకు సంఘీభావం తెలిపిన కరీంనగర్ ప్రజలకు కాంగ్రెస్ కార్యకర్తలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. వీరి మద్దతు తనను మరింత బలంగా ధైర్యంగా ముందుకు నడిపిస్తుందన్నారు. ఇక పార్టీ బలోపేతంతో పాటు రాబోయే స్థానిక సంస్థలు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి ఎల్లప్పుడూ తోడ్పాటునందిస్తానని పేర్కొన్నారు. అందరూ గెలిచేలా ప్రత్యేకంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ప్యానెల్ నుంచి గెలిచిన డైరెక్టర్లు ఉయ్యాల ఆనందం, అనరాసు కుమారుకు శాలువాలు కప్పి వెలిచాల రాజేందర్రావు ఘనంగా సన్మానించారు. ఈ విలేకరుల సమావేశంలో నూతన అర్బన్ బ్యాంక్ డైరెక్టర్లు ఉయ్యాల ఆనందం, అనరాసు కుమార్ కాంగ్రెస్ నాయకులు చిందం శ్రీనివాస్, తాండ్ర శంకర్, ఎం ఏ కరీం, కాసరపు కిరణ్, గండి గణేష్, అనంతుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాబితాపూర్ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక.

- అధ్యక్షులుగా అరిగెలా శ్రీకాంత్

మేకార్తి దినపత్రిక నవంబర్ - 03



జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో ఆదివారం మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అరిగెల శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా విజయ్ కుమార్, క్యాషియర్ గా చిత్తారి శంకర్, రైటర్ గా మారిశెట్టి సతీష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అరిగెల బ్రదర్స్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.శ్రీకాంత్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నిర్వాహకులు చిత్తాని శ్రీనివాస్, మారిశెట్టి లక్ష్మణ్, బండారి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల లొ మైసమ్మ మాత దేవి ఘనంగా వార్షికోత్సవం

మేకార్తి దినపత్రిక నవంబర్ - 03





సిరిసిల్ల పట్టణ పాత బస్టాండ్ పరిసరాల్లో వెలసి ఉన్న మైసమ్మ మాత దేవాలయంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం వార్షికోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం జరిగింది.తెల్లవారుజాము నుంచే ప్రత్యేక అభిషేక కార్యక్రమం నిర్వహించగా, భక్తులు అమ్మవారి దర్శనం తీసుకుని, అలంకరణలు, పూల హారాలు, నైవేద్యాలు, వివిధ కానుకలను సమర్పించారు.ఈ సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం విశిష్టంగా జరిగింది. ఈ కార్యక్రమంపై భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ మాట్లాడుతూ మైసమ్మ తల్లి కృపతో సిరిసిల్ల పట్టణం ఎల్లప్పుడూ శాంతి, సమృద్ధి, సౌభాగ్యాలతో ముందుకు సాగాలని మనసారా కోరుకుంటున్నాను. మైసమ్మ అమ్మవారి వార్షికోత్సవం కేవలం ఒక ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాదు, ప్రతి భక్తుని హృదయంలో ఉన్న భక్తి, సేవాభావం మరియు సామాజిక బాధ్యతలు ఒకే వేదికపై కలిసే పవిత్ర సమయం.ఇలాంటి కార్యక్రమాలు మన పూర్వీకులు పోషించిన సంస్కృతి, సంప్రదాయాల్ని నేటి తరం హృదయాలలో నాటుతాయి. ప్రత్యేకించి అన్నదాన కార్యక్రమం వంటి సేవా కార్యక్రమాలు 'మానవ సేవే మాధవ సేవ' అనే భావాన్ని మరింత బలపరుస్తాయి. ఇందులో పాల్గొన్న ప్రతిఒక్కరి సేవాభావం నిజంగా ప్రశంసనీయం.మన సమాజంలో భక్తి ఉన్న చోట ఐక్యత ఉంటుంది. ఐక్యత ఉన్న చోట అభివృద్ధి ఉంటుంది. ఈ ఆలయ కార్యక్రమం ఆ రెండు విలువలకు ప్రతీకగా నిలిచింది. ఈ పుణ్యకార్యాన్ని విజయవంతంగా నిర్వహించిన కృతజ్ఞతలు దేవాలయ కమిటీ సభ్యులకు, సేవాదారులకు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రవెల్లి దేవేందర్ రావు దంపతులు వడ్లకొండ దేవదాస్ వడ్నాల శేఖర్ బాబు వడ్లకొండ వెంకట సాయి వెలిశాల అభినవ్ బుర్ర శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ పరీక్షా శిబిరం




మేకార్తి దినపత్రిక నవంబర్ - 03

తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ పరీక్షా శిబిరం ఆదివారం ఉదయం లాంఛనంగా ప్రారంభమైంది. లయన్స్ క్లబ్ అధ్యక్షులు, నాచారం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ, "మధుమేహం మన ఆరోగ్యానికి సైలెంట్ కిల్లర్ లాంటిదే. దానిని క్రమం తప్పకుండా పరీక్షించుకోవడం, నియంత్రణలో ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత" అన్నారు. సుష్మా హాస్పిటల్ ఆవరణలో ప్రతి రోజు సాధారణ షుగర్ స్క్రీనింగ్ క్యాంప్ కొనసాగుతుండగా, ప్రతి ఆదివారం ప్రత్యేక "మేఘా క్యాంప్" నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ప్రోగ్రామ్ చైర్మన్ లయన్ బుడ్డ భాగ్యరాజ్ మాట్లాడుతూ, "మధుమేహం అనేది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు అధికంగా ఉండే వ్యాధి. ఇది శరీరం తగినంత ఇన్సులిన్ ఉత్పత్తి చేయకపోవడం లేదా దానిని సరిగా వినియోగించకపోవడం వల్ల ఏర్పడుతుంది" అని వివరించారు.

డాక్టర్ ప్రదీప్ సింహ మాట్లాడుతూ, "అధిక దాహం, తరచుగా మూత్రవిసర్జన, అకస్మాత్తుగా బరువు తగ్గడం, అలసట వంటి లక్షణాలు మధుమేహ సూచనలు కావచ్చు. గ్లూకోజ్ మన కండరాలకు ప్రధాన ఇంధనం" అని అన్నారు.

లయన్ లేడీ డాక్టర్ సుష్మాదేవి మాట్లాడుతూ, "ఇన్సులిన్ హార్మోన్ మనం తీసుకునే ఆహారంలోని గ్లూకోజ్‌ను కణాలలోకి చేర్చడానికి సహాయపడుతుంది.

## గ్రామ శాఖా అధ్యక్షుని కుటుంబాన్ని పరామర్శించిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

మేకార్తి దినపత్రిక నవంబర్ - 03

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండలం బూరుగుపల్లి గ్రామ శాఖా అధ్యక్షులు పెరుక మహేష్ తండ్రి పెరుక లచ్చయ్య ఆదివారం అనారోగ్యంతో మరణించగా,

మృతునికి పూలమాల వేసి నివాళులర్పించారు.,మృతికి గల కారణం తెలుసుకొని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఈ కార్యక్రమం లో మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ ఆజ్జు, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్,

మాజీ ఎంపీటీసీ మమత-సుజన్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ బత్తిని కమల్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కన్నం సాగర్,నాయకులు ముగ్దం రవి, బోయిని రాజు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కొడిమ్యాల లొ రెండవ రోజు మహిళ మండల సమాఖ్య సమావేశం




మేకార్తి దినపత్రిక నవంబర్ - 03

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో శ్రీ దుర్గ మండల సమాఖ్య కార్యాలయంలో మండల%జ%అధ్యక్షురాలు పద్మ అధ్యక్షతన ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీనియర్ సిఆర్పీలు రేణుక,సహన లు అన్ని గ్రామాల నుండి వచ్చిన అధ్యక్షులకు మండల సమాఖ్య మీటింగ్ ఎలా జరుపుకోవాలి లావాదేవీల వివారాల నమోదు గ్రామ, స్వయం సహాయక సంఘాల మీటింగ్ ల పై అవగహన కల్పించడం జరిగింది,ఈ సమావేశంలో ఎపియం మల్లేశం,సీసీలు శ్రీనివాస్, విరాకుమార్,మరియా,కమలాకుమారి,స్వరూప, అకౌంటెంట్ సుకన్య అన్ని గ్రామాల అధ్యక్షులు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ దుశ్చర్యపై బీఆర్ఎస్ ఆగ్రహం.దమ్మపేటలో బీఆర్ఎస్ శ్రేణుల గర్జన

**మేకార్తి దినపత్రిక నవంబర్ - 03**
మణుగూరులోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ నేతలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ శ్రేణులు దమ్మపేట మండలం మండలపల్లి ఎక్స్ రోడ్ వద్ద ఆగ్రహ నిరసనలు చేపట్టారు. కార్యాలయంపై దాడి చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని బీఆర్ఎస్ నాయకులు ధ్వజమెత్తారు.దాడికి పాల్పడిన వారిపై పోలీసులు తక్షణం కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.మండల బీఆర్ఎస్ అధ్యక్షులు దొడ్డా రమేష్ మాట్లాడుతూ .మన.పార్టీకార్యాలయంపై దాడి చేయడం బీఆర్ఎస్ శ్రేణుల మనోధైర్యం దెబ్బతీయలేదని.ప్రజల ప్రేమతో, నాయకుల ఆశీర్వాదంతో మరింత శక్తిగా ముందుకు సాగుతాం.ఈ ఘటన వెనక ఉన్న వారిని పోలీసులు వెంటనే బహిర్గతం చేయాలి" అని హెచ్చరించారు.
కార్యక్రమంలో రైతు బంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, నియోజకవర్గ నాయకురాలు వగ్గేల పూజా, నాయకపోడు సంఘం జిల్లా అధ్యక్షులు రావుల శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసుబాబు, యువజన విభాగం అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాసరావు, విద్యార్థి విభాగం అధ్యక్షులు వెంపాటి భరత్ కుమార్, యూత్ మండల అధ్యక్షులు మండవ



సత్యనారాయణ,మాజీ ఎంపీటీసీలు దేవరపల్లి అజయ్ కుమార్, కాసిని శ్రీను, అబ్దుల్ జిన్న, పాకనాటి శ్రీనివాసరావు, మహేష్, మద్దెల పుల్లారావు, పాస్యం ప్రసాద్, బీసీ నాయకులు తాళ్ల వెంకటేశ్వరావు, శ్రీరాముల చక్రదరావు, మహేష్, కో ఆప్షన్ ఎంపీటీసీ బుడే సోడెమ్ గంగరాజు, పానుగంటి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి

**మేకార్తి దినపత్రిక నవంబర్ - 03**





ములకలపల్లి మండలం పోగల్లపల్లి గ్రామంలో తాండ్ర వెంకటేశ్వరరావు (వెంకట్) నూతన ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని వారికి శు భాకాంక్షలు తెలిపిన బూర్గంపహాడ్,అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ ట్రైకార్ చైర్మన్ బిఆరెఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు,ఈ కార్యక్రమంలో నడిపల్లి నవీన్,సడియం బక్కులు, అమర్నాథ్,కరుటూరి కృష్ణ, పువ్వాల మంగపతి,నరటి ప్రసాద్, ఎర్రగుంట కృష్ణ,మాజీ సర్పంచులు బైటి రాజేష్,వాడే నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో నాయక పోడు కులస్తుల యువ గర్జన సభ

- నాయక పోడు కులానికి ప్రత్యేక సీరియల్ నెంబర్ కేటాయించాలి
- వెనకబడి ఉన్న నాయకపోడు కులానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలి




**మేకార్తి దినపత్రిక నవంబర్ - 03**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట లో నాయక పోడు కులస్తుల ఆధ్వర్యంలో దేవుళ్ళ సమ్మేలన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వారి కులదేవతలతో దమ్మపేట ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర నుండి ర్యాలీగా బయలుదేరి నెమలి పేటలో భారీ బహిరంగ సభ నిర్వహించారు.వారు మాట్లాడుతూ 1949లో నైజాం నవాబ్ హైదరాబాద్ రాష్ట్రంలో నాయక పోడులుగా మనం ట్రైబల్ ఏరియాస్ రెగ్యులేషన్ 1359,1949 %అశీ 3 శీట% 1359 పాస్లీ 1949 ఆఫ్ గవర్నమెంట్ హైదరాబాద్ నాయకపోడు తెగగా గుర్తించబడ్డాం ఆ తరువాత క్రమేపి 1950 సంవత్సరంలో ప్రకటించబడిన గిరిజన తెగల జాబితాలో గోండ్లలో కలపబడి గోండులకు ఉప తెగలుగా మారిపోయాం. కొత్తగా ఆంద్ అనే తెగను గిరిజన తెగలో చేర్చి నాయకుపోడు తెగను గోండులో కలిపి చూపించారు.గోండు జాతిలో కలపడం వల్ల నాయక పోడు జాతి పూర్తిగా వెనుకబడి ఉన్నారని అభివృద్ధికి నోచుకోలేదని నాయక పోడు కులానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని.సపరేట్ సీరియల్ నెంబరు కేటాయించడం వల్ల విద్యా వైద్యం ఉపాధి అందే అవకాశం ఉన్నదని తెలిపరు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే జారే

**మేకార్తి దినపత్రిక నవంబర్ - 03**





జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్.విజయం కోసం వీధి వీధికి ఇంటింటికి విస్తృతంగా తిరిగి ఆడపడుచులందరికీ ప్రతి కాలనీ ప్రజలను కలిసి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను వివరించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ,ఈ సందర్భంగా ప్రజల అపారం మర్యాదలతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం ఖాయమని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ కోసమే ఉన్నారని పార్టీ అభ్యర్థి విజయం మన లక్ష్యం అని కొనియాడారు.ఈ ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే పాటు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు,మడకం రాజేష్, విశ్వనాథం, సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి,పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ నాయకులు దాడి అమానుషం.మాజీ ఎమ్మెల్యే మెచ్చా.

**మేకార్తి దినపత్రిక నవంబర్ - 03**
దమ్మపేట:మణుగూరు మండలం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు, తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగ కాంతారావు,జిల్లాకు జరుగుతున్న నష్టాన్ని ప్రశ్నిస్తూ, ప్రజల పక్షాన పోరాడుతుంటే తట్టుకోలేక కాంగ్రెస్ గుండాలు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి చేశారని.ప్రశాంతంగా ఉన్న జిల్లాను భ్రష్టు పట్టించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పనిచేస్తుందని. రాష్ట్రంలో అరాచక పరిపాలన నడుస్తుందని.గత 10సం.లో ఎప్పుడు ఇలాంటి నీచ పరిస్థితులు చూడలేదని కానీ కాంగ్రెస్ గద్దెనెక్కిన 2.సం.లోనే రాష్ట్రం మొత్తం రౌడీ రాజ్యం నడుపుతుందని.సామాన్య



ప్రజలు సైతం భయపడే పరిస్థితి నెలకొందని.దాడి జరిగే సమయంలో బిఆర్ఎస్ నాయకులు లేదా కార్యకర్తలు ఉండి ఉంటే వారిని హత్య చేసేవారని.ఈ దాడికి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేకపోతే వెంటనే దాడికి పాల్పడిన వారినీ అరెస్ట్ చేసి కేసు నమోదు చెయ్యాలని డిమాండ్ చేస్తూ. ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# దమ్మపేట కుమ్మర యువజన విభాగం (డికెవై) ఆధ్వర్యంలో వనసమారాధన

**మేకార్తి దినపత్రిక నవంబర్ - 03**






దమ్మపేట కుమ్మర యుజన విభాగం ఆధ్వర్యంలో వనసమారాధన కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది ఈ కార్యక్రమంలో కుల పెద్దల సమక్షంలో గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఇందులో భాగంగా గ్రామ అధ్యక్షుడిగా మోదంపారపు సాయి,ప్రధాన కార్యదర్శిగా చక్రపు మధు, ఉపాధ్యక్షుడిగా చక్రపు బాలాజీ.ని ఎన్నుకోవడం జరిగింది కోశాధికారిగా సోమవారపు ప్రతాప్, ట్రెజరీగా నాదెండ్ల నాగేంద్ర,సోషల్ మీడియా కోఆర్డినేటర్గా సోమవరపు నాగరాజు,కమిటీ సభ్యులుగా సోమవారపు శివ,నాదెండ్ల సాయి లత,ఊశెట్టి సాయి ప్రకాష్ ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు ఇందారపు నరేంద్ర,సోమవారపు సూరిబాబు,జుత్తుక రాజు,దరిపల్లి వెంకటనారాయణ మొదుంపరపు పాపారావు,మొదుంపరపు నరసింహారావు,తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేట మాజీ సర్పంచ్.ను పరామర్శించిన మాజీ సొసైటీ చైర్మన్ రావు జోగేశ్వరరావు,



**మేకార్తి దినపత్రిక నవంబర్ - 03**
దమ్మపేట:తీవ్రఅనారోగ్యంతో బాధపడుతున్న దమ్మపేట మాజీ సర్పంచ్ ఉయ్యాల వెంకటేశ్వ్రరావుని పరామర్శించిన రైతు బంధు సమితి మాజి జిల్లా అధ్యక్షులు రావు జోగేశ్వరరావు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్డ రమేష్,వీరితో పాటు మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసు బాబు,పాకనాటి శ్రీను,అబ్ధుల్ జిన్నా,విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు వేంపాటి భరత్,మండలబిసి

# గోండు రాణి జయంతి వేడుక



**మేకార్తి దినపత్రిక నవంబర్ - 03**
గోండు రాణి దుర్గావతి 151వ జయంతిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేటలో ఘనంగా నిర్వహించారు. ఆధార్ సొసైటీ మహిళా విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళ సాధికారత, ఆదివాసి అభ్యున్నతి అంశాలపై సదస్సు ఏర్పాటు చేశారు.వేడుకకు ముందుగా అశ్వరావుపేట రింగ్సెంటర్లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి,జై ఆదివాసీ నినాదాలు గర్జించారు. అనంతరం కొమరం భీమ్ విగ్రహం వద్ద ఆదివాసీ సాంప్రదాయ నృత్యాలతో తెగల సంస్కృతిని ప్రతిబింబించారు. అదేవిధంగా ఆదివాసీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా తొమ్మిది తెగల మహిళా నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులు అరెస్టు చేసిన పోలీసులు



**మేకార్తి దినపత్రిక నవంబర్ - 03**
దమ్మపేట: కాంగ్రెస్ నాయకులు మణుగూరు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విచ్చలవిడిగా కార్యకర్తలను కొడుతూ ఆఫీస్ ని ధ్వంసం చేసినందుకు నిరసన తెలిపి బిఆర్ఎస్ నాయకులు మణుగూరు వెళ్లడానికి సిద్ధమవుతుండగా,దమ్మపేట పోలీస్ వారు ముందస్తుగా దొడ్డ రమేష్,పాకనాటి శ్రీనివాసరావు, దేవరపల్లి అజయ్ కుమార్,షేక్ బుడే, యార్లగడ్డ శ్రీనివాసరావు, అబ్దుల్ జిన్నా,ఆళ్ల జంగం, తదితరులను అరెస్టు చేయడం జరిగింది.

# దశదినకర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా

**మేకార్తి దినపత్రిక నవంబర్ - 03**
దమ్మపేట:ఈనాడు ప్రెస్ రిపోర్టర్ పిట్టల రాంబాబు,(బాబాయి) పిట్టల వెంకటేశ్వరరావు,దశ దిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్,మెచ్చా నాగేశ్వరరావు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ తోనే ఉన్నారు : ఎమ్మెల్యే జారే

మేకార్తి దినపత్రిక నవంబర్ - 03




అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రచార కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రహమత్ నగర్ డివిజన్ పరిధిలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశమైనారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయాన్ని లక్ష్యంగా పెట్టుకొని ప్రజల మధ్య విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. ప్రజల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం రహమత్ నగర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో ప్రజలను కలిసి పార్టీ పథకాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరించి పార్టీ అభ్యర్థి గెలుపుకు కోసం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే జారే పేర్కొన్నారు.

## కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రోడ్డు తడిపే కార్యక్రమం చేపట్టిన : జనసేన నాయకులు

మేకార్తి దినపత్రిక నవంబర్ - 03



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణంలో అభివృద్ధిలో భాగంగా సెంట్రల్ లైటింగ్ పనుల్లో, రహదారి విస్తరణల పనుల్లో జాప్యం రకరకాల కారణాలు, రకరకాల ఊహాగానాలు ఏది ఏమైనప్పటికీ పూర్తిస్థాయిలో రోడ్డు తడపటం అనేది ఏదో మొక్కుబడిగా చేస్తున్నారు. ఏదో ఒకసారి, రెండుసార్లు అది కూడా పూర్తిగా ఊరు మొత్తం కాకుండా ఎక్కడో, అక్కడ అక్కడ తడిపేసి వెళ్లడం వల్ల నిత్యం రద్దీగా ఉండే అశ్వారావుపేట వాహనాలతో దుమ్ము, దూళితో విపరీతమైన కాలుష్యం రోజురోజుకీ పెరిగి ప్రజల్లో ఆరోగ్యం మీద ప్రభావితం చేస్తుంది. అందులో భాగంగా జనసేన పార్టీ నుంచి ఏదో చిరు సాయం అనుకోండి మా వంతు వాటర్ ట్యాంకర్ ద్వారా రోడ్డుని తడుపుతున్నము. పూర్థి న్యాయం చేస్తామని చెప్పలేము. గాని ఏదో ఉడత సాయం చేద్దామని ఉద్దేశం అని జనసేన పార్టీ నాయకులు డేగల రాము అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, యువత పాల్గొన్నారు.

## భావి తరాలకు మన సంస్కృతిని చాటుదాం..

- ఘనంగా వనభోజన మహోత్సవ వేడుకలతో సంబురాలు...
- రవికుమార్ యాదవ్

మేకార్తి దినపత్రిక నవంబర్ - 03



హైదర్ నగర్ డివిజన్,మిత్ర హిల్స్ కాలనీలో నిర్వహించిన కార్తీకమాస వనభోజన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆదివారం కార్తీకమాస వనభోజన మహోత్సవ సందర్భంగా ప్రత్యేక పూజలలో బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే,ఇంఛార్జి రవికుమార్ యాదవ్ తోపాటు హైదర్ నగర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు సీతారామరాజు, ఇతర బీజేపీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ వనభోజన మహోత్సవం అంటే కేవలం భోజనం మాత్రమే కాదు, అందరం కలిసి మెలిసి అందరూ ఐక్యంగా ఉండటమని, అనదిగా వస్తున్న వనభోజనం ద్వారా చిన్నపిల్లలు ఐకమత్యం భావనను,మన సంస్కృతిని తెలియజేస్తున్నదని,మన ప్రకృతిని సంరక్షించుకోవడం, వ్యర్థాలను పోయకుండా శుభ్రతను పాటించాలన్నారు. ఈ కార్తీక వనభోజన మహోత్సవం మనందరికీ ఆరోగ్యం, సంతోషం, ఐక్యతను ప్రసాదించాలని హృదయపూర్వకంగా కోరుకుంటునానని, ప్రతి ఏడాది స్నేహితులతో, బంధువులతో, ప్రకృతితో కలిసి జ్ఞాపకాల్లో నిలిచేలా ఇలాంటి వేడుకలను జరుపుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ రమేష్, దేశాయ్, సుబ్బారావు వెంకట్, అరుణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న యలమంచి ఉదయ్ కిరణ్

మేకార్తి దినపత్రిక నవంబర్ - 03



జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికల ప్రచార కార్యక్రమం లో భాగంగా, మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీగా మరియు యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్‌గా ఉన్న యలమంచి ఉదయ్ కిరణ్ , రాధాకృష్ణ, గోకినేపల్లి రమేష్, సతీష్, వంశీ, ప్రవీణ్, శ్రీనివాసులు, నాగసాయి తదితరులతో కలిసి ఎస్పీఆర్ హిల్స్ పరిసర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి సమస్యలను వినడమే కాకుండా ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజలకు ఉచిత బస్ ప్రయాణం, మహిళా శ్రేయోభివృద్ధి పథకాలు, యువతకు ఉపాధి అవకాశాలు, ఆరోగ్య సదుపాయాల విస్తరణ, మరియు గృహ సదుపాయాల వంటి ప్రధాన కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు. యలమంచి ఉదయ్ కిరణ్ ప్రజలతో మమేకమై,

## ప్రభుత్వం భూముల పరిరక్షణ కై సిపిఐ పోరాడుతుంది

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ పిలుపు.

మేకార్తి దినపత్రిక నవంబర్ - 03

కాప్రా మండలం గిరిప్రసాద్ నగర్ లోని సిపిఐ కార్యాలయంలో మండల కార్యదర్శి యాదగిరి అధ్యక్షతన సిపిఐ కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ ముఖ్యం అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత బి ఆర్ ఎస్ పాలనలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాలకు గురైందని కాంగ్రెస్ హయాంలోనైనా తగ్గుతుందని అనుకుంటే తగ్గకుండా అలాగే కొనసాగుతుందని, ప్రభుత్వ భూముల పరిరక్షణ కై సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలను నిర్వహించాలని నిర్ణయించారు. స్థానికంగా డంపింగ్ యార్డ్ నుండి నీటిని నివాసాల వైపు మల్లించడం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతారని కావున నీటి విడుదలను ఆపివెసెల పోరాటం చెయ్యాలని అన్నారు. కాప్రా మండలంలోని ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ స్పందిస్తూ ప్రజలతలలో నాలుకల ఉండాలని పిలుపు నిచ్చారు. జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్ మాట్లాడుతూ.. కాప్రా మండలంలో సిపిఐ పార్టీని బలోపేతం కోసం సిపిఐ కార్యకర్తలు కృషి చెయ్యాలని అన్నారు. ప్రభుత్వ భూములు పరిరక్షణ,బీసీ సమస్యలు,అసంఘాటీత కార్మికుల కోసం నిత్యం పోరాడాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నిర్మల్ నర్సింలు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సిలుముల మల్లేష్, జిల్లా గిరిజన సమైక్య ప్రధాన కార్యదర్శి వి. స్వరూప నాయక్, మండల సహాయ కార్యదర్శి జి. లక్ష్మీనారాయణ, మహిళా సమైక్య మండల అధ్యక్ష కార్యదర్శులు కోదాసు జయమ్మ, కె.కవిత, గిరి ప్రసాద్ నగర్ నూతన శాఖ కార్యదర్శి గా కొండ సత్యం సాగర్, సహాయ కార్యదర్శిలు శ్యామల, లత, బి.నాని (సురేష్) నూతన కమిటీగా ఎన్నుకోన్నారు. సిపిఐ నాయకులు గంగారం,కె.కురుమయ్య, సూర్యం, సురేందర్, పి. కురుమయ్య తదితరులు పాల్గొన్నారు

## శ్రీ కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో దేవాలయ భూమి పూజ ఘనంగా

మేకార్తి దినపత్రిక నవంబర్ - 03

శ్రీ కృష్ణ యాదవ సంఘం ప్రజ్ఞాపూర్ ఆధ్వర్యంలో ఈరోజు ఆదివారం ఉదయం 11.30 గంటలకు శ్రీ మల్లికార్జున స్వామి మరియు పోచమ్మ దేవాలయాల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ జడ్పీటీసీ రామచంద్రము యాదవ్, సిద్దిపేట జిల్లా జనరల్ సెక్రటరీ రవీందర్ యాదవ్, వనం మల్లేష్ యాదవ్, పత్తి బాబు యాదవ్, కౌన్సిలర్ పంబాల శివకుమార్, చీర్ల మల్లేష్ యాదవ్ గార్లు పాల్గొన్నారు. సంఘం అధ్యక్షుడు దువ్వల బిక్షపతి యాదవ్, ప్రధాన కార్యదర్శి



ఏక్కల దేవి కనకరాజ్ యాదవ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు చీర్ల యాదగిరి, సభ్యులు రొట్టెల శ్రీనివాస్, రొట్టెల ఐలేష్ యాదవ్, లింగం యాదవ్, నాగరాజు యాదవ్, కృష్ణ యాదవ్, కడారి ఐలయ్య యాదవ్, గట్టు రమేష్ యాదవ్, కటికం స్వామి యాదవ్, దువ్వల శ్రీనివాస్ యాదవ్, మంద నరేష్ యాదవ్, కొరమైన రమేష్ యాదవ్ తదితరులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. కుల పెద్దలు రొట్టెల ఐలయ్య యాదవ్, కొనమైన రాజయ్య యాదవ్, మలమైన మల్లేష్ యాదవ్, మంద సదానందం యాదవ్, దువ్వల ఎల్లేష్ యాదవ్ తదితరులు, కుల బాంధవులు, మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, దేవాలయం నిర్మాణం ద్వారా గ్రామ ప్రజల ఆధ్యాత్మిక అభివృద్ధికి తోడ్పడతామని తెలిపారు.

## ప్రిన్సిపాల్ శైలజ పై వచ్చిన ఆరోపణలపై తక్షణ చర్యలు తీసుకోవాలి

- తెలంగాణ రెసిడెన్షియల్ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్

మేకార్తి దినపత్రిక నవంబర్ - 03

నాగర్ కర్నూల్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ శైలజ వ్యవహారంపై విద్యార్థినులు చేసిన తీవ్ర ఆరోపణల నేపథ్యంలో తెలంగాణ రెసిడెన్షియల్ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (రిజి. నం: 47) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. హాస్టల్ మెస్ సరుకులను బయటకు అక్రమంగా తరలించడం, విద్యార్థుల వద్ద డబ్బులు వసూలు చేయడం, ఫీజుల కలెక్షన్‌లో అవకతవకలు, వివాహిత విద్యార్థినుల వద్ద కట్నం డబ్బులు డిమాండ్ చేయడం వంటి ఆరోపణలు అత్యంత తీవ్రమైనవని అసోసియేషన్ పేర్కొంది. గతంలో సూర్యాపేట గురుకుల కళాశాల సమయంలో కూడా శైలజపై ఇలాంటి ఆరోపణలు రావడం, బదిలీ అయినా కూడా ప్రవర్తనలో మార్పు రాకపోవడం విచారకరం. దళిత విద్యార్థినుల పట్ల మానవత్వం లేకుండా వ్యవహరించడం విద్యా వ్యవస్థకు అవమానకరం. హాస్టల్ ఆహారం నాసిరకం, అసమాన పంపిణీ, అదనపు ఆర్థిక ఒత్తిళ్లు ౹ ఇవన్నీ విద్యార్థినులు వెల్లడించిన అత్యంత ఆందోళనకర పరిస్థితులు. విద్యార్థినుల ఆందోళన సమయంలో మహిళా కానిస్టేబుల్ జ్యోత్స్న ఒక విద్యార్థినిపై దాడి చేయడం కూడా మరో గంభీర అంశం. దీనిపై వెంటనే డిపార్ట్మెంటల్ విచారణ ప్రారంభించాలి.

**గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ డిమాండ్లు:**

**ప్రిన్సిపాల్ శైలజను వెంటనే సస్పెండ్ / బదిలీ చేయాలి**

**విద్యార్థినుల ఫిర్యాదులపై స్వతంత్ర విచారణ కమిటీ ఏర్పాటు చేయాలి**

**మెస్ / ఫుడ్ మెటీరియల్**



**కొనుగోలు ఖర్చుల వాడకం పై స్పెషల్ ఆడిట్ చేయాలి**

విద్యార్థుల భద్రత, గౌరవం, మానసిక రక్షణకు ప్రభుత్వం తక్షణ హామీ ఇవ్వాలి గుర్తుంచుకోవాలి: గురుకులాలు దళిత పేద విద్యార్థుల భవిష్యత్ నిర్మాణానికి పునాది. వారి హక్కులు, గౌరవం, భద్రత కాపాడటం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత. ఈ సంఘటనపై ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టి విద్యార్థినులకు న్యాయం జరిగేలా చూడాలని, అలాగే విద్యార్థులపై అధికారం, బెదిరింపులు, ఆర్థిక ఒత్తిళ్లతో వేధింపులు చేస్తున్న ప్రిన్సిపాల్ శైలజ ను వెంటనే సస్పెండ్ చేయాలని తెలంగాణ రెసిడెన్షియల్ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర తరపున డిమాండ్ చేస్తోంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల నర్సింహులు, రాష్ట్ర ఫౌండర్ ఆయగల పోచయ్య, రాష్ట్ర కోశాధికారి ఏలేశ్వరం రవీందర్, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కృష్ణ పాల్గొన్నారు.

## ది ఫర్‌టైల్స్ పెట్ క్లినిక్ ప్రారంభించిన సినీనటి రేణు దేశాయ్

- మానవత దృక్పథంతో పెంపుడు జంతువులకు సకాలంలో చికిత్స అందించాలి..

మేకార్తి దినపత్రిక నవంబర్ - 03





కాప్రాలోని శ్రీనివాస్ నగర్ కాలనీలో నూతనంగా "ది ఫర్‌టైల్స్" పెట్ క్లినిక్, స్టోర్, ఫార్మసీ, బోర్డింగ్ సెంటర్‌ను సినీ నటి రేణు దేశాయ్ ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ వెట్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. జ్ఞాన ప్రకాష్ మంతాని, సినీ నటి, (ఎస్.ఏ.ఏ.ఎస్) స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు రేణు దేశాయ్ హాజరయ్యారు. క్లినిక్‌ను ప్రారంభించిన అనంతరం రేణు దేశాయ్ మాట్లాడుతూ.. పెంపుడు జీవులకు సరైన సమయంలో చికిత్స అందించాలని, వాటిపట్ల ప్రేమతో, ఆప్యాయతతో వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా (ఆర్.టి.డి.ఎఫ్.ఓ.) కాజీపేట పురుషోత్తం,వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అలాగే క్లినిక్ నిర్వాహకులు డా. సహజ్ కాజీపేట మాట్లాడుతూ... తమ ఆసుపత్రిలో ఇంట్లో పెంచుకునే జంతువుల కోసం అవసరమైన వ్యాక్సిన్‌లు, ఔషధాలు, ఆహారం ఇతర వస్తువులు అన్నీ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అంతేకాక, పెంపుడు జీవులకు అత్యవసరమైన శస్త్రచికిత్స సదుపాయాలు కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తమ క్లినిక్‌ను సందర్శించే వినియోగదారులకు ఆకర్షణీయమైన ఆఫర్‌లు అందిస్తున్నామని, పెంపుడు జంతువులకు ఉత్తమ స్థాయి సేవలు అందిస్తామని డా. సహజ్ హామీ ఇచ్చారు.



# ఎన్నో పోరాటాలు చేశా!

సినిమా ఇండస్ట్రీలో కొనసాగాలంటే పురుషాహంకారాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని, ఈ విషయంలో తాను ఎన్నో పోరాటాలు చేశానని జాన్వీ కపూర్ వెల్లడించారు. 'టూ మచ్ విత్ కాజోల్ అండ్ ట్వింకిల్' టాక్ షోలో సినిమా ఇండస్ట్రీలో తాను ఎదుర్కొన్న కొన్ని సమస్యలపై జాన్వీ కపూర్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. "ఫిల్మీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న ఫ్యామిలీ నుంచే నేను ఇండస్ట్రీకి వచ్చినప్పటికీ.. ఇక్కడికి వచ్చాకే కొన్ని కొత్త విషయాలు నేర్చుకున్నాను. సినిమా ఇండస్ట్రీలో రాణించాలంటే పురుషాహంకారాన్ని ఎదుర్కోవాలి. ఈ విషయంలో ఎన్నో పోరాటాలు చేశాను. నలుగురు మహిళలు ఉన్న ప్రదేశంలో నా అభిప్రాయాన్ని ధైర్యంగా చెప్పగలను. అదే ప్రదేశంలో నలుగురు పురుషులు ఉంటే మాత్రం నా అభిప్రాయాన్ని నేను స్వేచ్ఛగా చెప్పలేక పోతున్నాను. ఎందుకంటే వారు నొచ్చుకోకుండా చె ప్పాలి. ఇందుకు చాలా నేర్పు కావాలి. ఒక్కోసారి మనల్ని మనం తక్కువ చేసుకోవాలి. కొన్నిసార్లు మనకు నచ్చని విషయాలను నచ్చలేదని స్ట్రయిట్‌గా చెప్పకుండా నాకు అర్థం కావడం లేదు అని చెప్పుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయి. కొన్నిసార్లు మౌనంగా ఉండి పోవాల్సి వచ్చింది. ఇలా ఎన్నో రాజకీయాలను ఎదుర్కొన్నాను" అని చెప్పుకొచ్చారు జాన్వీ కపూర్. ఈ షోకు ఓ వ్యాఖ్యాతగా ఉన్న ట్వింకిల్ ఖన్నా కూడా జాన్వీ కపూర్ మాటలను స పోర్ట్ చేస్తూ, 1990 సమయంలో తాను ఈ తరహా పరిస్థితులను ఫేస్ చేశానని చె ప్పారు.


# ఓటీటీలోకి 'డ్యూడ్' సినిమా!

లవ్ టుడే, డ్రాగన్ లాంటి డబ్బింగ్ సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన తమిళ నటుడు ప్రదీప్ రంగనాథన్. ఇతడి నుంచి వచ్చిన లేటెస్ట్ మూవీ 'డ్యూడ్'. దీపావళి సందర్భంగా గత నెలలో థియేటర్లలోకి వచ్చింది. మిక్స్‌డ్ టాక్ తెచ్చుకున్నప్పటికీ రూ.100 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించినట్లు నిర్మాతలు ప్రకటించారు. అలాంటిది ఇప్పుడీ చిత్రం ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైపోయిందట. ఈ మేరకు డేట్ వైరల్ అవుతోంది. 'డ్యూడ్' చిత్రంలో ప్రదీప్ రంగనాథన్, మమిత బైజు జంటగా నటించారు. శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. పరువు హత్యల బ్యాక్ డ్రాప్ స్టోరీతో తీసిన ఈ చిత్రంలో ఆర్య సినిమా పోలికలు ఉన్నాయని చెప్పి సోషల్ మీడియాలో టాక్ వినిపించింది. దర్శకుడు కూడా ప్రమోషన్స్‌లో మాట్లాడుతూ.. ఈ కథకు ఆర్య-2 సినిమా స్ఫూర్తి అన్నట్లు చెప్పుకొచ్చాడు. ఇప్పుడీ మూవీ.. నవంబరు 14 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లోకి రానుందని సమాచారం. విడుదలకు ముందు 'డ్యూడ్' ఓటీటీ హక్కుల డీల్ జరిగిపోయింది. థియేటర్లలో రిలీజైన నాలుగు వారాల తర్వాత స్ట్రీమింగ్ చేసేలా ఒప్పందం కుదుర్చుకున్నారట. ఈ క్రమంలోనే ఈనెల 14 నుంచి సినిమాని స్ట్రీమింగ్ చేసే అవకాశముంది. తెలుగు, తమిళ భాషలతో పాటు మిగతా దక్షిణాది భాషల్లోనూ అందుబాటులోకి రావొచ్చు. 'డ్యూడ్' విషయానికొస్తే.. గగన్ (ప్రదీప్ రంగనాథన్).. ఆముద(నేహాశెట్టి)ని ఇష్టపడతాడు. కానీ ఆమె మరొకరిని పెళ్లి చేసుకుంటుంది. మరోవైపు మేనమామ కూతురు కుందన (మమిత బైజు)కి చిన్నప్పటినుంచి గగన్ అంటే ఇష్టం. కానీ గగన్‌కి ఎలాంటి ఫీలింగ్స్ ఉండవు. కుందన పెళ్లి ప్రపోజల్ తెచ్చినా రిజెక్ట్ చేస్తాడు. ఆ బాధలో పార్థ(హృదయ్)ని కుందన ఇష్టపడుతుంది. కానీ అనుకోని పరిస్థితుల్లో కుందన, గగన్‌కి పెళ్లవుతుంది. కానీ ఆమె మనసులో పార్థ ఉన్నాడని గగన్‌కి తెలుసు. దీంతో కుందన, ఆమె ప్రియుడిని కలిపే పనిలో ఉంటాడు. చివరకు ఏమైందనేదే మిగతా స్టోరీ.




# షారుక్ ఖాన్ ఫిల్మ్ ఫెస్టివల్

బర్త్ డేకి ఫ్యాన్స్‌కు స్పెషల్ ట్రీట్ ప్లాన్ చేశారు షారుక్ ఖాన్. నవంబరు 2న షారుక్ 60వ బర్త్ డే. ఈ సందర్భంగా 'షారుక్ ఖాన్ ఫిల్మ్ ఫెస్టివల్' పేరిట షారుక్ నటించిన కొన్ని సూపర్‌హిట్ సినిమాలు ఈ నెల 31 నుంచి థియేటర్స్‌లో ప్రదర్శితం కానున్నాయి. "అక్టోబరు 31న ఈ ఫిల్మ్ ఫెస్టివల్ ప్రారంభం అవుతుంది. 'దిల్ సే, దేవ్‌దాస్, మై హూ నా, ఓం శాంతి ఓం, చెన్నై ఎక్స్‌ప్రెస్'... ఇలా నా కెరీర్‌లోని కొన్ని సూపర్‌హిట్ సినిమాలు థియేటర్స్‌లో మళ్లీ ప్రదర్శితం కానున్నాయి. ఈ సినిమాల్లోని మనిషి (తనను తాను ఉద్దేశించి) మారలేదు. జస్ట్ హెయిర్ మాత్రం మారింది. ఇంకాస్త అందంగా తయారయ్యాడు. పీవీఆర్ ఐనాక్స్ అసోసియేషన్‌తో భారతదేశంలోని కొన్ని థియేటర్స్‌లో మాత్రమే ఈ సినిమాలు ప్రదర్శితం అవుతాయి. నార్త్ అమెరికా, యూకే, ఆస్ట్రేలియా, న్యూజిల్యాండ్, యూరప్ దేశాల్లో వైఆర్‌ఎఫ్ (యశ్‌రాజ్ ఫిల్మ్స్) సంస్థ ఈ సినిమాలను రిలీజ్ చేస్తోంది" అని షారుక్ పేర్కొన్నారు. అక్టోబరు 31న ప్రారంభమయ్యే ఈ ఫిల్మ్ ఫెస్టివల్ నవంబరు 14 వరకు కొనసాగుతుందట. ఇదిలా ఉంటే... ప్రస్తుతం 'కింగ్' సినిమాతో షారుక్ బిజీగా ఉన్నారు. ఈ చిత్రంతో ద్వారా కుమార్తె సుహానా నటిగా పరిచయం కానున్నారు.



# ఇండియాలో అవతార్ ఈవెంట్



'అవతార్' ఫ్రాంచైజీ నుంచి రానున్న తాజా చిత్రం 'అవతార్: ఫైర్ అండ్ యాష్' . సామ్ వర్తింగ్టన్, జో సాల్డానా, సిగోర్నీ వీవర్, స్టీఫెన్ లాంగ్, ఊనా చాప్లిన్, కేట్ విన్స్లెట్ ఈ చిత్రంలోని ప్రధాన తారాగణంగా నటించగా, క్లిఫ్ కర్టిస్, డేవిడ్ థెవ్లిస్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. జేమ్స్ కామెరూన్, జాన్ లాండౌ నిర్మించిన ఈ సినిమా డిసెంబరు 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమా ఇంగ్లీష్‌తో పాటు కొన్ని భారతీయ భాషల్లోనూ విడుదల కానుంది. తెలుగులో కూడా విడుదలవుతోంది. కాగా, ఈ 'అవతార్: ఫైర్ అండ్ యాష్'కు సంబంధించి ఇండియాలో ఓ పెద్ద ఈవెంట్‌ను ప్లాన్ చేస్తారట మేకర్స్. మరోవైపు ఇండి యాలో 'అవతార్: ఫైర్ అండ్ యాష్' సినిమా ప్రదర్శితం కానున్న థియేటర్స్‌లో 'అవతార్' ఫ్రాంచైజీ సినిమా అభిమానులు కొందరు 'అవతార్' సినిమా లోగోను దీపాల రూపంలో వెలిగించి, హ్యాపీ ఫీలయ్యారు. ఇక 2009లో వచ్చిన 'అవతార్', 2022లో వచ్చిన 'అవతార్ 2 (అవతార్: ది వే ఆఫ్ వాటర్) ప్రేక్షకులను మెప్పించి, రికార్డు స్థాయి వసూళ్లను సాధించిన సంగతి గుర్తుండే ఉంటుంది. ఇప్పుడు 'అవతార్ 3' రానుంది. అలాగే 'అవతార్ 4, అవతార్ 5' చిత్రాలూ ప్రేక్షకుల ముందుకు రానున్న విషయాన్ని దర్శకుడు జేమ్స్ కామెరూన్ కన్ఫార్మ్ చేసిన విషయం తెలిసిందే.



# అభిమానులకు అంకితం

ప్రతిష్ఠాత్మక అవార్డ్‌ను తన అభిమానులకు అంకితమిస్తున్నానని అల్లు అర్జున్ ట్వీట్ చేశారు. ఇలాంటి ?అరుదైన గౌరవమిచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఏడాది అవార్డులు పొందిన వారికి హృదయపూర్వక అభినందనలు చెబుతూ ఐకాన్ స్టార్ ట్వీట్ చేశారు. 2024 ఏడాదిగానూ ప్రకటించిన దాదాసాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ?అవార్డులను తాజాగా ప్రకటించారు. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుల్లో మోస్ట్ వర్సటైల్ యాక్టర్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికయ్యారు. అంతేకాకుండా పుష్ప-2 మూవీకి గానూ ఉత్తమ సంగీత దర్శకుడిగా దేవీశ్రీ ప్రసాద్ అవార్డ్ దక్కించుకున్నారు. ఈ అవార్డ్స్‌లో ప్రభాస్ నటించిన కల్కి 2898 ఏడీ సినిమా సత్తా చాటింది. దాదా సాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ -2025లో ఫిల్మ్ ఆఫ్ ది ఇయర్‌గా నిలిచింది. గతేడాది విడుదలై ప్రేక్షకుల్ని భయంతో పరుగులు పెట్టించిన శ్రద్ధాకపూర్ మూవీ స్త్రీ- 2 ఉత్తమ చిత్రంగా అవార్డును దక్కించుకుంది. దాదాసాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ అవార్డ్స్‌లో ఉత్తమ నటీనటులుగా కార్తీక్ ఆర్యన్, కృతి సనన్ నిలిచారు. చందు ఛాంపియన్ చిత్రానికి గానూ ఉత్తమ దర్శకుడిగా కబీర్ ఖాన్, ప్రొడ్యూసర్ ఆఫ్ ది ఇయర్‌గా దినేశ్ విజన్ అవార్డులు సొంతం చేసుకున్నారు. క్రిటిక్స్ విభాగంలో ఉత్తమ చిత్రంగా లాపత్తా లేడీస్, ఉత్తమ నటీనటులుగా విక్రాంత్ మాస్సే, నితాన్షీ గోయెల్ అవార్డులు దక్కించుకున్నారు. ఆర్టిస్ట్ ఆఫ్ ది ఇయర్‌గా ఏఆర్ రెహమాన్ నిలిచారు.

# బాలీవుడ్ ఎంట్రీ?

తమిళ హీరో శివ కార్తికేయన్ బాలీవుడ్ ఎంట్రీ దాదాపు ఖరారు అయిందనే టాక్ తెరపైకొచ్చింది. 'దేవదాస్, రామ్‌లీల, పద్మావత్' వంటి సూపర్‌హిట్ సినిమాలను తెరకెక్కించిన బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ ఆఫీస్‌కు వెళ్లొచ్చారు శివ కార్తికేయన్. దీంతో భన్సాలీతో ఈ హీరో ఓ సినిమా చేయనున్నారనే టాక్ బాలీవుడ్‌లో ఊపందుకుంది. మరి... భన్సాలీ దర్శకత్వంలోని సినిమాలో శివ కార్తికేయన్ హీరోగా నటిస్తారా? లేక శివ కార్తికేయన్ హిందీలో నటించే తొలి సినిమాకు భన్సాలీ నిర్మాతగా ఉంటారా? అనే విషయాలపై ఓ స్పష్టత రావాల్సి ఉంది. ఇక ప్రస్తుతం రణ్‌బీర్ కపూర్, ఆలియా భట్, విక్కీ కౌశల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న హిందీ చిత్రం 'లవ్ అండ్ వార్'తో బిజీగా ఉన్నారు సంజయ్ లీలా భన్సాలీ. ఈ సినిమా రిలీజ్ తర్వాత శివ కార్తికేయన్‌తో భన్సాలీ సినిమా గురించి ఓ స్పష్టత వచ్చే అవకాశం ఉంది.



PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com